






నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

బుధవారం 05 నవంబర్ 2025


## నవంబర్ 6న పత్తి కొనుగోలు

# స్లాట్ బుకింగ్ చేసుకోవద్దు....

### అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

-గురువారం నాడు మార్కెట్ యార్డుకు పత్తి తీసుకొని రావద్దు

-ఖమ్మం జిల్లాలో 242 మంది రైతుల నుంచి 478 మెట్రిక్ టన్నుల పత్తి కొనుగోలు

-పత్తి కొనుగోలుపై మార్కెట్ కమిటీ చైర్మన్లు, జిన్నింగ్ మిల్ యాజమాన్యం, సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్





**ఖమ్మం (సూర్య బ్యూరో):** నవంబర్ 6న పత్తి కొనుగోలు స్లాట్ బుకింగ్ చేసుకోవద్దని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. కలెక్టరేట్ లో మంగళవారం పత్తి కొనుగోలు పై మార్కెట్ కమిటీ చైర్మన్లు,

2లో

## రెండో రోజూ విద్యాసంస్థల

# బంద్ సంపూర్ణం

-ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించాలని కళాశాలలకు తాళాలు.

-ఫార్మసీ పరీక్షలను బహిష్కరించిన విద్యార్థులు.

-రియంబర్స్మెంట్ ఫీజులు చెల్లించాలని ఖమ్మంలో విద్యార్థి సంఘాల ఆందోళన.

-కళాశాలల జీవనమరణ సమస్య ఇది.... కళాశాలల మేనేజ్మెంట్.






**ఖమ్మం (సూర్య బ్యూరో):** గత మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించాలని కోరుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బిటెక్, డిగ్రీ, వృత్తి విద్యా కళాశాలలు నిర్వహిస్తున్న కళాశాలల బంద్ రెండో రోజూ మంగళవారం సంపూర్ణంగా జరిగింది. ఉమ్మడి జిల్లాలోని ప్రవేట్ ఇంజనీరింగ్, డిగ్రీ, వృత్తి విద్యా కళాశాలలు, ఫార్మసీ, పాలిటెక్నికల్, పీజీ కళాశాలలు మూతపడ్డాయి. మంగళవారం జరగాల్సిన బి ఫార్మసీ పరీక్షలను విద్యార్థులు బహిష్కరించి తమ గురు వులకు మద్దతు

2లో

## వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా పనిచేయాలి....

-ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీజ, -విద్యార్థుల హాజరు శాతంపై దృష్టి పెట్టాలి

-ప్రభుత్వ విద్యా సంస్థల ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు, సమస్యలపై సమీక్షించిన ఇంచార్జ్ జిల్లా కలెక్టర్





**ఖమ్మం (సూర్య బ్యూరో):** జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులు రాబోయే 10వ తరగతి, ఇంటర్ పరీక్షలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా పని చేయాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మంది రంలో జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థలపనితీరుపై ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సంబంధిత శాఖల అది కారులు, కెజిబివి, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్స్, కాంప్లెక్ హెడ్ మాస్టర్ లు, ఎం.ఈ.ఓ లతో సమీక్షించారు. ఎఫ్.ఆర్.ఎస్, అపార్, ఆధార్ కార్డు, పబ్లిక్ పరీక్షలకు విద్యార్థుల సన్నద్ధత, తదితర అంశాలపై ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో పదవ తరగతి, ఇంటర్ పరీక్షలు చాలా కీలక మని, జిల్లాలో ప్రభుత్వ విద్యా సంస్థల నుంచి 10వ తరగతి, ఇంటర్ చదివే పిల్లలు రాబోయే పబ్లిక్ పరీక్షలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యా యులు వారానికి రెండుసార్లు ఫోన్ చేసి పిల్లల చదువుపై ఫాలో అప్ చేయాలని అన్నారు. విద్యార్థులు ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారు పరిశీలించి, అందులో వారికి అవసరమైన మేర అదనపు శిక్షణ అందించాలని, ముఖ్యమైన పాఠ్యాంశాలను అనేకసార్లు

2లో

## సిపిఎం నాయకుడి హత్య

# పార్టీ నాయకుల నిరసన!

-సామినేని హంతకులను కాపాడే రీతిలో విచారణ

-ప్రధాన పదవుల్లో విక్రమార్క ఉన్న ప్రతిసారీ ఇదేతీరు

-రాజకీయ హత్యగా పేర్కొనటంలో పోలీసుశాఖ నిరాసక్తత ం సార్, చూసుకుంటారనే ధైర్యంతోనే హత్యలు, అరాచకాలు

-నిందితులను వదిలి బాధితులను ఇబ్బంది పెట్టే రీతిలో ఎంక్వైరీ

- న్యాయబద్ధ విచారణ సాగకపోతే పోలీసు కార్యాలయాల ముట్టడి

-ఐదు రోజులైనా నిందితులను తేల్చటంలో సీపీ తాత్సారం

-రామారావు హత్య కేసు విచారణ సాగుతున్న తీరుకు నిరసనగా ఖమ్మంలో సీపీఐ(ఎం) ప్రదర్శనలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని, నున్నా



7లో



# చేప పిల్లల విడుదలకు పక్కా కార్యాచరణ అమలు....

### - ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీజ

### -నవంబర్ 6 నాటికి మండల, గ్రామ కమిటీలను నియమించాలి

### -చేప పిల్లల పంపిణీపై సమీక్షించిన అదనపు కలెక్టర్





ఖమ్మం (సూర్య బ్యూరో):

నీటి వనరుల్లో చేప పిల్లల విడుదలకు పక్కా కార్యాచరణ అమలు చేయాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ లో మంగళవారం చేప పిల్లల పంపిణీపై మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఇంచార్జ్ కలెక్టర్, సంబంధిత మండల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ చేప పిల్లల పంపిణీకి సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను తూ.చ. తప్పకుండా పాటించాలని అన్నారు. ప్రతి మండలంలో ఉన్న నీటి వనరులలో చేప పిల్లల పంపిణీ విడుదల పక్కాగా జరిగేలా చూడాలని అన్నారు. కాలుష్యం అధికంగా ఉన్న నీటి వనరులలో, వరద అధికంగా వస్తూ ఓవర్ ఫ్లో అవుతున్న నీటి వనరులలో చేప పిల్లలను వెంటనే విడుదల చేయవద్దని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఉన్న 882 చెరువులలో ఉచితంగా చేప పిల్లల పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. 35 -40 ఎం.ఎం., 80-100 ఎం.ఎం. సైజ్ చేప పిల్లలు నీటి వనరుల ఆధారంగా విడుదల చేయడం జరుగుతుందని అన్నారు.ఎంపిడిఒ, ఇరిగేషన్ ఏఈ, మండల వ్యవసాయ అధికారి, ఫిషరీస్ కో ఆపరేటివ్, ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు, మత్స్యకార సంఘాల సభ్యులతో మండల స్థాయి కమిటీలు, పంచాయతీ కార్యదర్శి, ఏ.ఈ.ఓ, ఫిషరీస్ కో ఆపరేటివ్ సభ్యులతో గ్రామ కమిటీలను గురువారం నాటికి ఏర్పాటు చేయాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మండలంలో ఉన్న నీటి వనరులలో వేసే చేప పిల్లల పంపిణీ వివరాలు టీ-మత్స్య యాప్ లో నమోదు చేయాలని అన్నారు. నీటి వనరుల్లో నిర్దిష్ట సంఖ్య, సైజ్ లో చేప పిల్లలు విడుదల చేసేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. 35 -40 ఎం.ఎం. చేప పిల్లల ప్యాకేట్స్ మండలానికి వస్తాయని, వాటిని ర్యాండెంగా క్రాస్ చెక్ చేసి నిర్దిష్ట సంఖ్యలో చేప పిల్లలు ఉన్నాయా లేదా ధృవీకరించుకోవాలని అన్నారు. ప్యాకెట్ లో ఆక్సిజన్ సరిగ్గా ఉండేలా చూడాలని అన్నారు. నీటి వనరుల్లో చేపలు విడుదల చేసే సమయంలో కమిటీ సభ్యులు, మత్స్యకారులు అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు. మత్స్యకార కో ఆపరేటివ్ సొసైటీ సభ్యులతో చర్చించి చేప పిల్లలు విడుదల షెడ్యూల్ తయారు చేసుకొని 15 రోజులలో చేప పిల్లల విడుదల పూర్తి అయ్యేలా చూడాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రతి రోజూ చేప పిల్లల విడుదలకు సంబంధించి నివేదిక రూపొందించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మత్స్యశాఖ అధికారి శివ ప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, వ్యవసాయ శాఖ ఏడిఏలు, నీటి పారుదల శాఖ అధికారులు, ఎంపీడీఓ లు, మత్స్య శాఖ ఫీల్డ్ అసిస్టెంట్ లు, తదితరులు పాల్గొన్నారు.

# రెండో రోజూ విద్యాసంస్థల బంద్ సంపూర్ణం

మొదటిపేజీ తరువాయి

తెలిపారు. ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పీజీ కళాశాల నుండి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయం వరకు విద్యార్థుల ర్యాలీ నిర్వహించి క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించడంతో తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దున్నపోతుకు వినతి పత్రం అందించి వినూత్న నిరసన నిర్వహించారు.

**కళాశాలల జీవనమరణ సమస్య ఇది... కళాశాలల మేనేజ్మెంట్.**

ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను చెల్లించాలని ప్రైవేట్ వృత్తి విద్యా కళాశాలల మేనేజ్మెంట్ సభ్యులు కోరారు. మంగళవారం స్థానిక శ్రీ చైతన్య కళాశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో మేనేజ్మెంట్ సభ్యులు పాల్గొని భవిష్యత్తు కార్యాచరణ పై వ్యూహరచన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాలలకు జీవనమరణ సమస్యగా రియంబర్స్మెంట్ ఫీజు బకాయిలు ఉన్నాయి అన్నారు. ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనారిటీ విద్యార్థులకు రావాల్సిన పెండింగ్ బకాయిలను ప్రభుత్వం గత మూడేళ్లుగా ఇవ్వకపోవడంతో కళాశాలలను నిర్వహించలేని దుస్థితి ఏర్పడిందన్నారు. అందుకే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం చెల్లించేంతవరకు నిరవధిక బంద్ పాటిస్తున్నామని తెలియజేశారు. ఈ సమావేశంలో వృత్తి విద్యా కళాశాలల మేనేజ్మెంట్ బాధ్యులు ఎస్బిఐటి కళాశాల చైర్మన్ ఆర్ జె సి కృష్ణ, ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు, బొమ్మ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ బొమ్మ రాజేశ్వరరావు, శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, దేర్ కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా పనిచేయాలి....

### ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీజ



మొదటిపేజీ తరువాయి

బోధిస్తూ పాస్ అయ్యే విధంగా ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలని, ప్రతి క్యాటగిరి లోని విద్యార్థులకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ హెడ్ మాస్టర్ లకు సూచించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది ఎఫ్ఆర్ఎస్ లో వంద శాతం నమోదయి, హాజరు వేయాలని, విద్యార్థుల హాజరు శాతంపై శ్రద్ధ పెట్టాలని, గైర్హాజరవుతున్న విద్యార్థులను ఫాలో అప్ చేసుకోవాలని అన్నారు. ప్రతి విద్యార్థికి అపార్ నెంబర్ ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకు గల సమస్యలు గుర్తించి, త్వరితగతిన పరిష్కార చర్యలు తీసుకోవాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ తెలిపారు. యుడైస్ పోర్టల్ లో నమోదైన ప్రతి విద్యార్థి వివరాలు నమోదు చేయాలన్నారు. మండల విద్యాధికారులు సమర్థవంతంగా పర్యవేక్షణ చేయాలన్నారు. మండలవారిగా, విద్యాస ంస్థల వారిగా ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు శాతం సమీక్ష చేసి, హాజరు శాతం 90 శాతానికి ఎక్కువగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, ప్రిన్సిపాళ్లు ఎవరి విధులు వారు సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు.ఈ సందర్భంగా హైస్కూల్ హెడ్ మాస్టర్ల హ్యాండ్ బుక్ ను ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయలక్ష్మి, మండల విద్యాశాఖ అధికారులు, కేజీబివి ప్రత్యేక అధికారులు, కళాశాల ప్రిన్సిపల్స్, విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 6న పత్తి కొనుగోలు స్లాట్ బుకింగ్ చేసుకోవద్దు....

### అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

మొదటిపేజీ తరువాయి

జిన్నింగ్ మిల్ యాజమాన్యం, సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో 242 మంది రైతుల నుంచి 478 మెట్రిక్ టన్నుల పత్తి ఇప్పటి వరకు కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. నాణ్యమైన పత్తి మద్దతు ధరపై కొనుగోలు చేస్తున్నామని తెలిపారు.

తెలంగాణ కాటన్ మిల్లర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పిలుపు మేరకు గురువారం నవంబర్ 6వ తేదీన బంద్ పాటిస్తున్న నేపథ్యంలో రైతులు యాప్ లో నవంబర్ 6వ తేదీన పత్తి అమ్మకం కోసం సిసిఐ కేంద్రాలలో స్లాట్ బుకింగ్ చేసుకోవద్దని, అదే విధంగా ఖమ్మం, ఏన్కూరు మార్కెట్ యార్డులకు పత్తి తీసుకొని రావద్దని రైతులను కోరారు.ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహారావు, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బి. గంగారావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ లు, కాటన్ అసోసియేషన్ ప్రతినిధులు, సీసీఐ ప్రతినిధులు, వ్యవసాయ శాఖ ఏడిఏ వాసవి రాణి, ఆరెంపుల జి.ఆర్.ఆర్. కాటన్ ఇండస్ట్రీస్ గోదవర్తి శ్రీనివాస్, తిరుమలాయ పాలెం శ్రీ భాగ్యలక్ష్మి కాటన్ మిల్ కృష్ణమూర్తి, తల్లాడ స్టేబుల్ రిచ్ కాటన్ ఇండస్ట్రీస్ దర్గయ్య, మధిర మంజిత్ కాటన్ ప్రైవేట్ లిమిటెడ్ రాందేవ్ శర్మ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నం సేవా ఫౌండేషన్‌లో అఖండ హరినామ సంకీర్తన





ఖమ్మం టౌన్ సూర్య న్యూస్

కార్తీక పౌర్ణమి పర్వదినము శ్రీశ్రీశ్రీ అవధూతేంద్ర భక్తమండలి సమాజం శ్రీ మాన్ గొట్టిపర్తి శివాజీ గురువు భక్త బృందం ఆధ్వర్యంలో అన్నం సేవా ఫౌండేషన్ లో హరే రామ హరే రామ రామ రామ హరే హరే హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే అనే నామస్మరణతో అఖండ హరినామ సంకీర్తన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ అండ్ ఫౌండర్ అన్నం శ్రీనివాసరావు , షేక్ నాగుల్ మీరా , ఎకో క్లబ్ ఎన్విరాన్మెంటల్ సొసైటీ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ డాక్టర్ కడవెండి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు .

# ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ విడుదల చేయాలి

## - పేద విద్యార్థుల భవిష్యత్‌తో చెలగాటం ఆడొద్దు
## - సీపీఐ(ఎం) వైరా కార్యదర్శి భూక్యా వీరభద్రం



వైరా సూర్య ఆర్సి:

పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్స్, స్కాలర్‌షిప్‌ను వెంటనే విడుదల చేయాలని సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ప్రైవేట్ విద్యా సంస్థలు బంద్ నేపథ్యంలో భూక్యా వీరభద్రం వైరా లో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు రూ.8 వేల కోట్లకుపైగా ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు ఉన్నాయి.బకాయిలను విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మరింత పారదర్శకంగా అమలు చేస్తామని చెప్పి.. ఇప్పటి వరకు కనీసం వారు ఇచ్చిన టోకెన్ల నిధులు కూడా ఇవ్వలేదన్నారు. గతం లో విద్యాసంస్థల యాజామాన్యాలు బంద్ ప్రకటించి సంవత్సరం కాలంగా పోరాడితే రూ.1200 కోట్లు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం మాట తప్పిందన్నారు. ప్రభుత్వ మాట తప్పడంతో మళ్లీ విద్యాసంస్థలు బంద్ చేయవలసిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. విద్యాసంస్థలు బంద్ పాటించడంతో పేద పిల్లల తమ చదువులను నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు. పేద విద్యార్థులు తమ విద్యను నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు. స్వయాన విద్యాశాఖ ను ముఖ్యమంత్రి వద్దే ఉంచుకొని పేద విద్యార్థులకు భరోసా లేకుండా చేశారన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు భరోసా ఇచ్చేలా ఫీజుల చెల్లింపు కోసం గ్యారంటీ ఇచ్చి.. భవిష్యత్ నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం లాగానే ఈ రాష్ట్ర ప్రభుత్వం కూడా విద్యా వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని ఈ విధానాలే అనుసరిస్తే గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని విమర్శించారు, స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్స్ విడుదల చేయకపోవడం కాకుండా ఇవాళ వాటిని విడుదల చేయాలని అడుగుతున్న ప్రైవేటు యాజమాన్యాల పైన విజిలెన్స్ దాడుల పేరుతో బెదిరిస్తున్నారని ఇది చాలా దుర్మార్గమని ఆయన అన్నారు. తక్షణమే ప్రభుత్వం చర్చలు జరిపి ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. సమస్య పరిష్కరించకపోతే భవిష్యత్తులో విద్యార్థులు తల్లిదండ్రులు కలుపుకొని సిపి(ఐ)ఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

# నేడే కార్తీక పౌర్ణమి

## -దేవ దీపావళి జ్వాలా తోరణం
## - శివాలయాల్లో దేవాలయాల్లో కోటి దీపోత్సవం





వైరా సూర్య ఆర్సి::

కార్తీక శుద్ధ పౌర్ణమి లేదా కార్తీక పున్నమి అనగా కార్తీక మాసములో శుక్లపక్షంలో పున్నమి తిథి కలిగిన 15వ రోజు కార్తీకమాసములో పౌర్ణమి రోజు చాలా పవిత్రమైనదిగా భావిస్తారు.ఈ కార్తీక పౌర్ణమి అనేది హరిహరులకు అత్యంత ప్రీతికరమైన మాసంకార్తీక పౌర్ణమి రోజు తప్పనిసరిగా జ్వాలా తోరణం ఉత్సవం నిర్వహిస్తారు .దీన్ని దర్శించుకుంటే భాగ్యం కోసం అందరూ ఎదురు చూస్తారు అలాగే ఈ జ్వాలాతోరణం దాటడం వల్ల సకల పాపాలు తొలగిపోతాయని పురాణాలు చెబుతున్నాయి శివకేశవులకు అత్యంత పీతికరమైన కార్తీక మాసంలో వచ్చే ప్రతి తేదీ తిథికి విశేషమైన ప్రాముఖ్యత ఉంటుంది. ఈ మాసంలో వచ్చే పౌర్ణమి చాలా విశిష్టమైనది ఈరోజు ఏర్పాటు చేసే జ్వాలాతోరణం దాటడం కోసం భక్తులందరూ ఎదురుచూస్తారు శివాలయంలో కార్తీక పౌర్ణమి రోజు జ్వాలాతోరణం ఏర్పాటు చేయటం ఆచారంగా వస్తుంది.

**జ్వాలా తోరణం అంటే ఏమిటి**

ఈ ప్రత్యేక ఉత్సవం కార్తీక పౌర్ణమి రోజు మాత్రమే నిర్వహిస్తారు దీని కింద నడవడం వల్ల సర్వపాపాలు తొలగిపోతాయని భక్తుల విశ్వాసం ఈ జ్వాలాతోరణం దర్శనం చేసుకున్న వారికి పునర్జన్మ అనేది ఉంటుందని నమ్ముతారు అందుకే కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమి రోజు ఏర్పాటు చేసే జ్వాలాతోరణం దర్శించుకునేందుకు భక్తులు వేలాదిమంది శివాలయానికి చేరుకుంటారు. శివాలయం ముందు రెండు కర్రలు నిలువగా ఏర్పాటు చేస్తారు దానికి అడ్డంగా మరొక కర్ర కట్టి కొత్త గడ్డిని తీసుకువచ్చి చుడతారు దీని మీద నెయ్యి వేసి మంట పెడతారు దీన్నే జ్వాలాతోరణం యమద్వారం అని కూడా పిలుస్తారు పార్వతీ పరమేశ్వరులను పల్లకిలో ఎత్తుకొని ఈ తోరణ కింద మూడు సార్లు అటు ఇటు తిరుగుతారు ఈ పల్లకి పక్కన నడిస్తే చాలా మంచిదని భక్తులు విశ్వాసం ఈ జ్వాలా తోరణం దాటిన వారికి యమలోకంలోకి వెళ్లే అవసరం రాదని చెబుతారు. ఎందుకంటే యమలోకంలో ప్రవేశించగానే అగ్నితోరణం కనిపిస్తుంది దీని ద్వారానే లోపలికి అడుగు పెడతారు పాపాలు చేసే వారికి వేసే మొదటి శిక్ష ఇదేనని పురాణాలు చెబుతున్నాయి అందుకే ఈ జ్వాలాతోరణం దాటితే యమలోకం అడుగు పెట్టే అవసరం రాతని పరమేశ్వరుడి అనుగ్రహం పొందుతారని అంటారు జ్వాల తోరణం దర్శించుకున్న దాని కింద నడిచిన సకల పాపాలు తొలగిపోతాయి అలాగే చాలామంది ఈ బస్మాన్ని ఇంటికి తెచ్చుకుంటారు అలాగే గడ్డిని కూడా ఇంటికి తెచ్చుకొని ఇంటి గుమ్మంలో కట్టుకుంటారు ఇలా చేయడం వల్ల భూతప్రేత పిశాచాల నుంచి విముక్తి లభిస్తుందని కార్తీక పౌర్ణమి రోజు ఎవరైతే జ్వాలాతోరణం మూడుసార్లు దాటతా రో శివయ్య అనుగ్రహం లభిస్తుందని భక్తుల విశ్వాసం జ్వాలాతోరణం ఏర్పాటు చేయడం వెనక పురాణ కథ ఒకటి ప్రాచార్యల్లో ఉంది క్షీరసాగరం మధనం లో దేవతలు రాక్షసులు అమృతం కోసం చిలికినప్పుడు ముందుగా హాలాహలం బయటకు వచ్చింది అది చాలా విషపూరితమైనది వినాశాన్ని సృష్టిస్తుంది దీంతో దాని నుంచి కాపాడమని దేవతలు పరమేశ్వరుని వేడుకున్నారు.



# ఉద్యమకారుల ఆశలు నెరవేరువేళ...

## -తెలంగాణ ఉద్యమకారుల హక్కులు నెరవేర్చే దిశగా కోదండరాం అడుగులుడు



వైరా సూర్య ఆర్ సి ::

తెలంగాణ ఉద్యమంలో భాగస్వాములై కీలక భూమిక పోషించిన ఉద్యమకారుల హక్కులు, సమస్యల పరిష్కార సాధనకోసం ప్రొఫెసర్, ఎమ్మెల్సీ కోదండరాం కృషి చేస్తున్నారు.టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో ముఖ్యమంత్రితో భేటీ కానున్నారు. అన్ని ఉద్యమ సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల సమన్వయ కమిటీ చైర్మన్ గా కోదండరాం, ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్లను దృష్టిలో పెట్టుకొని ఆయన ప్రభుత్వాన్ని కదిలిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఉద్యమకారులకి ఇచ్చిన హామీలు, 250 గజాల ఇంటి స్థలం తో పాటు, ఇంటి నిర్మాణానికి 10 లక్షలు ఆర్థిక వ్యాయాన్ని అందించాలని, అదేవిధంగా ప్రతి ఉద్యమకారుడికి నెలకి 25 వేలు గౌరవ వేతనాన్ని ఇస్తానన్న, కాంగ్రెస్ ఎన్నికల వాగ్దానాన్ని నిలబెట్టుకునే విధంగా కోదండరాం పనిచేస్తు న్నారు. ఉద్యమంలో అమరులైన కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం కల్పించే విధంగా ప్రభుత్వాన్ని ఒప్పిస్తున్నారు. హామీలన్నీ నెరవేర్చడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వివరించనున్నారు. నవంబర్ నెలమొత్తం తెలంగాణ ఉమ్మడి పది జిల్లాలలో ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనాలు జరపాలని ఎమ్మెల్సీ కోదండరాం తీర్మానించారు. డిసెంబర్ 3న తెలంగాణ ఉద్యమ అమరుడు శ్రీకాంత్ చారి వర్ధంతి సభను హైదరాబాద్ ఎల్బీనగర్ చౌరస్తాలో ఉద్యమకారుల ఆధ్వర్యంలో భారీ ఎత్తున సభ నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. తెలంగాణ సాధనలో పోలీస్ నిర్బంధాలను, ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొని కమిట్మెంట్ గా పనిచేసిన ఉద్యమకారులు పైన తెలిపిన కార్యక్రమాల్లో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల సమాఖ్య (TUS) రాష్ట్ర అధ్యక్షులు గౌరవరపు జగదీష్ (డేవిడ్ రాజు), ప్రధాన కార్యదర్శి బి. పద్మాచారి విజ్ఞప్తి చేశారు

# ఇందిరమ్మ ఇళ్ల ఫిర్యాదులపై జాయింట్ విచారణ

## -జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు క్షేత్ర స్థాయిలో ఆరా



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

మండలం లోని శంకరగిరి తండా గ్రామంలో ఇంది రమ్మ ఇళ్ల లబ్ధిదా రుల పై స్థానికులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు మండల పరిషత్, రెవిన్యూ అధికారులు మంగళవారం జాయింట్ విచారణ చేపట్టారు. ఇందిరమ్మ ఇళ్ల ను పొందిన లబ్ధిదారులు ఇళ్లలో ఉండటం లేదని...కొంత మంది విక్రయిస్తున్నారని స్థానికులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.కాగా తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ లు జాయింట్ గా విచారణ చేపట్టారు.ప్రస్తుతం ఇంట్లో ఉంటున్న వారి గురించి ఆరా తీశారు.రెండు ఇళ్లు ఖాళీగా ఉండటంతో వారిని పిలిపించి ఇంట్లో ఉండాల్సిందేనని లేకుంటే రద్దు చేస్తామని ఆదేశించారు.

అదే విధంగా అర్హత లేని వారికి ఇళ్లు మంజూరు చేశారని పేర్కొన్నారు.వారికి స్థలం ఉన్నందున్న రెండింటిలో ఒకటి రద్దు చేసుకోవాలని సూచించారు.ఇళ్లను విక్రయించే వారి గురించి వివరాలు సేకరించారు. నిబంధనలు ఉల్లంఘించి విక్రయిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో విచారణ అనంతరం నివేదికను జిల్లా కలెక్టర్కు అందించినట్లు పేర్కొన్నారు.ఈ విచారణ లో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ఆలస్యం మధుసూదన్ రావు,అల్లం రవికుమార్,జిపిఓ జానకి రాములు,పంచాయతీ కార్యదర్శి పవన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలపై ఉద్యమాలు ఉధృతం

**-తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**
**-పత్తి రైతుల నుంచి కొనుగోలు నిరాకరణ కై కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) నిబంధనలు**
**-పత్తి కొనుగోలు కు ఇన్ని ఆంక్షలా?**
**-7 క్వింటాళ్ల, 8 లోపు తేమ శాతం , కిసాన్ కపాస్ రిజిస్ట్రేషన్ లాంటి కఠిన నిబంధనలు ఎత్తివేయాలి**
**-విప్పలమడక గ్రామంలో ఘనంగా తెలంగాణ రైతు సంఘం వైరా మండల మహాసభ**

వైరా సూర్య ఆర్సీ ::

వైరా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం బలమైన ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు.మంగళవారం తెలంగాణ రైతు సంఘం వైరా మండల 4 వ మహాసభ విప్పలమడక గ్రామంలో ఘనంగా నిర్వహించారు.రైతు మహాసభలు ప్రారంభ సూచికగా తెలంగాణ రైతు సంఘం జెండా సీనియర్ రైతు నాయకులు నల్లమల కోటేశ్వరరావు ఎగురవేశారు.తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు మేడా శరబంధి అధ్యక్షతన జరిగిన మహాసభ లో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలు ,కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ నిబంధనలు పత్తి రైతులను గోస పెడుతున్నారని అన్నారు .ఎకరానికి 7 క్వింటాళ్ల పరిమితి ఎనిమిది లోపు తేమశాతం కిసాన్ కాపాస్ రిజిస్ట్రేషన్ పత్తి రైతులను ముప్పు తిప్పలు పెడుతున్నాయని పత్తి కొనుగోలు నిరాకరణ కై ప్రభుత్వం తీసుకొచ్చిన కఠిన నిబంధనలు ఎత్తివేసి ప్రభుత్వం ప్రకటించిన క్వింటాళ్ల కు ఎనిమిది వేల నూట పది రూపాయలు మద్దతు ధర కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అధిక వర్షాలతో పత్తి నాణ్యత దెబ్బతిన్నదని ఒకవైపు దిగుబడి తగ్గి రైతులు లబోదిబో అంటుంటే సీసీ నిబంధనలు మద్దతు ధరలు పొందకుండా చేస్తున్నాయని అన్ని నిబంధనలు ఎత్తివేసి మద్దతు ధరకు ప్రభుత్వం పత్తి కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అమెరికా పెట్టుబడిదారులు తమ దేశం నుంచి వ్యవసాయ ఉత్పత్తులను భారతదేశానికి ఎగుమతి చేసేందుకు భారతదేశంలో పండే ఆహార పంటలు పత్తి మొక్కజొన్న పంటలను దెబ్బతీసే కుట్ర చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తున్న వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధరలపై అమెరికా ప్రభుత్వం ప్రపంచ వాణిజ్య సంస్థలో కేసులు వేయటం ద్వారా ఇబ్బందులకు గురి చేస్తుందని అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు ఇండియా దిగుమతి చేసుకుంటే మనకు ఉరితాడు అవుతుందని అన్నారు అమెరికా ఒత్తిడి మేరకే విద్యుత్ ప్రైవేట్ ఈకరణ దిశగా అడుగులు వేసేందుకు అక్టోబర్ 9న విద్యుత్ సంస్కరణల సర్కులర్ రాష్ట్ర ప్రభుత్వాలకు పంపిందని విద్యుత్ సంస్కరణలు అమలు అయితే తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ ఉచిత విద్యుత్ లేకుండా పోతుందని అన్నారు మన దేశం వ్యవసాయ రంగంలో గణనీయమైన ప్రగతి సాధించినప్పటికీ రైతులు ఆదాయం లేక ఇబ్బందులు పడుతున్నారని గిట్టుబాటు ధరలు రైతుకు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అన్నారు కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన ధన్ దాన్య యోజన పథకం కేవలం తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని మూడు జిల్లాలు జనగాం జిల్లాలోని అమలు చేయుటకు సంకల్పించడం ద్వారా అనుకున్న ఫలితాలు సాధించలేరని దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగంలో ప్రభుత్వ పెట్టుబడులు పెంచాల్సిన అవసరం ఉందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ సక్రమంగా అమలు కాలేదని రెండు లక్షల రూపాయలు దాటిన రైతులకు రుణమాఫీ చేస్తామని ముందస్తుగా బ్యాంకులకు రుణం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం చెప్పి నేడు మాట మార్చి రైతులకు అన్యాయం చేసిందని ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ సంపూర్ణంగా చేయాలని డిమాండ్ చేశారు తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదిరి




రమేష్ మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా కౌలు రైతులు సాగులో ముఖ్యపాత్ర పోషిస్తున్నారని వారికి అవసరమైన సబ్సిడీలు బ్యాంకు రుణాలు ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు రైతులకు నేటి వరకు ఉపయోగకరంగా లేదని సాగు భూమి కలిగిన ప్రతి రైతుకు పట్టాదారు పాస్ పుస్తకం భూభారతి లో భాగంగా అందజేయాలని డిమాండ్ చేశారు దేశీ అవసరాలు అనుగుణంగా పంటల ప్రణాళికలు రూపొందించిఅమలు చేయాలని కోరారు. మహాసభలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు చింత నిప్పు చలపతిరావు, బాణాల శ్రీనివాసరావు, , మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు, తోట నాగేశ్వరరావు, మాజీ సర్పంచులు పారుపల్లి కృష్ణారావు, తుమ్మల జాన్ పాపయ్య, తొటకూర బాబురావు, ఎస్ కె మొయిద్దీన్ ,నీటి సంఘం మాజీ ఛైర్మన్ కొల్లా వెంకటేశ్వరరావు, సొసైటీ మాజీ వైస్ చైర్మన్ మాగంటి తిరుమలరావు, డైరెక్టర్ బాణాల కృష్ణమాచారి, గాలి సాంబశివరావు,రైతు మహిళా నాయకురాలు గాలి అరుణ, ఎస్ కె మజీద్ బి ,రహినా,గరిడేపల్లి సుబ్బారావు, ఎస్ కె జానిమియా, అమరనేని అప్పారావు తోపాటు వందలాది మంది రైతులు పాల్గొన్నారు.



# హత్యాలతో ప్రజా ఉద్యమాలు ఆపలేరు..మాడినేని

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)

సామినేని రామారావు హత్య ముమ్మాటికి రాజకీయ అత్యధిక నే భావిస్తున్నామని అత్యారాజ్యాల ద్వారా ప్రజా ఉద్యమాలను ఆపలేరని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు మాదినేని రమేష్ హెచ్చరించారు. ఇటీవల చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ సామినేని రామారావును దుండగులు హత్య చేసిన సంఘటన విధాతమే. రామారావు హత్యను నిరసనగా కొణిజర్ల మండల కేంద్రంలో ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీని నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయం నుండి బస్వపురం అడ్డరోడ్డు వద్ద వున్న అంబేద్కర్ విగ్రహం వరకు ఫ్లెక్సీ పూచుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఖబర్దార్, ఖబర్దార్ అంటు నినాదాలు చేశారు.అనంతరం మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా దర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్ మాట్లాడుతూ పేద ప్రజల వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు చేసేది సిపిఎం పార్టీ అని అలాంటి పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ మాజీ సర్పంచ్ సామినేని రామారావును కాంగ్రెస్ నాయకత్వం స్థానిక ఎమ్మెల్యే అండదండలతో బయట వ్యక్తులకు సుపారీ ఇచ్చి హత్య హత్య చేయడం దుర్మార్గ మైనటువంటి చర్యని హత్యను తీవ్రంగా ఖండించారు. ప్రజల మధ్య భౌతికంగా లేకపోయినా ఆయన చేసిన ఎన్నో అభివృద్ధి




కార్యక్రమాలు గుర్తుంటాయని పేద పక్షాన పోరాడి అనేక సమస్యలను పరిష్కరించిన సామినేని రామారావు ప్రజల గుండెల్లో ఎప్పుడు ఉంటాడని అన్నారు. పలువురు సీనియర్ నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ సాక్షిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని సామినేని రామారావు హత్యను వెంటనే ఛేదించి దుండగులను కఠిన%శీ%గా శిక్షించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ర్యాలీ కార్యక్రమంలో వైరా డివిజన్ కమిటీ సభ్యులు దొడ్డపనేని కృష్ణార్జునరావ్ బోయినపల్లి శ్రీనివాసరావు తాతా పద్మ మహిళా సంఘం నాయకురాలు తాడేపల్లి విజయ మండల నాయకులు షేక్ అబ్బుల్ల కట్టా రాంబాబు పుల్లూరు వెంకటేశ్వర్లు లింగాల చిన్నదానయ్య మంగ చెన్నారావు బుర్రి గోపయ్య చల్ల నారాయణ చింతనపు వెంకయ్య హరిచంద్ర రవి ఆలీ కొలుపులు సాంబయ్య పురుషోత్తం పాల్గొన్నారు.

# రైతులు దళారులను ఆశ్రయించకండి

## -కూసుమంచి ఏడీఏ సతీష్





నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

రైతులు దళారులను ఆశ్రయించవద్దని కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు సతీష్ సూచించారు. మండలం లోని ఆచార్లగూడెం, అనాసాగారాం గ్రామాలలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం ను మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ను అందించేందుకు కొనుగోలు కేంద్రాల ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు తొందరపడి దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు.నాణ్యత ప్రమాణాలు పాటించి మద్దతు ధర ను పొందాలని సూచించారు.రైతాంగం కోసం మండలం లోని 20 కొనుగోలు కేంద్రాల ను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు,మండల వ్యవసాయ అధికారి ఎం రాధ,ఏఈవో ఎం రాధ, డీసీఎంఎస్ సిబ్బంది నవీన్, గోపి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత రేషన్ కార్డుదారులకు చేతి సంచులను పంచిన రేషన్ షాప్ యజమాని..

**-ప్రజాపాలనలో ప్రభుత్వం ఉచిత సంచుల పంపిణీ**

సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి నవంబర్ 4) సింగరేణి రేషన్ షాప్ ను తనిఖీ చేసిన సివిల్ సప్లై ఆర్ఐ వీరయ్య.సింగరేణి మండల కేంద్రంలో ఉన్న రేషన్ షాప్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంలో రేషన్



కార్డుదారు అందరికీ సన్న బియ్యం ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యమని చేతి సంచులను ప్రతి రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచితంగా ప్రభుత్వం ఇవ్వటం జరిగింది. అందులో భాగంగా సింగరేణి2 రేషన్ షాప్ యందు డీలర్ అబ్దుల్ మతీన్ లబ్ధిదారులకు ఇవ్వడం జరిగిందని రేషన్ షాప్ కి యజమాని తెలియజేశారు.

సూర్య
www.suryaa.com
బుధవారం 05 నవంబర్ 2025

# బాబా మందిరంలో పల్లకిసేవ కోటిదీపోత్సవం

## – భవాని శంకర్ స్వామివారికి అభిషేకాలు



**వైరా సూర్య ఆర్సిః**
వైరాలోని శ్రీ షిరిడి సాయి మందిరం సాయి నగర్ నందు బుధవారం రోజున కార్తీక పౌర్ణమి సందర్భంగా ఉదయం గ 7:30 నుండి షిరిడి సాయి మందిరం నందు శ్రీ బ్రహ్మ సూత్రాత్మక భవాని శంకర స్వామివారికి అభిషేకములు పూజ కార్యక్రమాలు భక్తుల గోత్రనామా లతో పూజలు నిర్వహిస్తున్నామని మందిర కోశాధికారి లగడపాటి బోస్ తెలిపారు. కార్తీక మాసం నెల రోజులు ఉదయం 7 గంటలకు ప్రతిరోజు బాబా వారికి హారతి అనంతరం శంకర స్వామి వారికి మందిర అర్చకులు ఆశిష్ పాండే ఆధ్వర్యంలో భక్తులచే స్వయంగా అభిషేకం నిర్వహిస్తున్నామని బోస్ తెలిపారు. కార్తీక పౌర్ణమి రోజున సాయంత్రం ఏడు గంటలకు మందిరంలో జ్వాలా తోరణం పల్లకి సేవ జ్యోతిర్లింగార్చన కోటి దీపోత్సవం జరుపబడు నని కావున భక్తులెల్లరు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపాకటాక్షములు పొందగలరని ఆయన తెలిపారు.

# అరోమా కాఫీ షాప్ ప్రారంభించిన ఎమ్మెల్యే





**కల్లూరు నవంబర్04(సూర్య న్యూస్):**
కల్లూరు మున్సిపాలిటీ మెయిన్ రోడ్ లో చంద్రుపట్ల రోడ్డు వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన అరోమా కాఫీ షాపును సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ మంగళవారం ప్రారంభించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాఫీ షాప్ యాజమాన్యాన్ని అభినందించి, వ్యాపారంలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు .ఈ సందర్భంగా యాజమాన్యం మాట్లాడుతూ మండల ప్రజలు కొరకు రుచికరమైన టీ ,కాఫీ అందించాలనే ఉద్దేశంతో ఈ షాప్ ఏర్పాటు చేయడం జరిగిందని, నవంబర్ 5వ తారీఖు నుండి షాప్ లో అన్ని రకాల టీ, కాఫీ ,లెమన్, గ్రీన్ టీ ,అల్లం బెల్లం టీ మొదలైనవి అందుబాటులో ఉంటాయని మండల ప్రజలు వ్యాపార అభివృద్ధికి సహకరించాలని కోరారు .ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# హత్య రాజకీయలపై సింగరేణిలో నిరసన ర్యాలీ..

## –బీఆర్ఎస్ సంఘీభావం



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి నవంబర్ 4) సీపీఐ(ఎం) ఉమ్మడి రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు రైతు సంఘం నాయకులు సామినేని రామారావు హత్యను నిరసిస్తూ కారేపల్లిలో సీపీఐ(ఎం) శ్రేణులు నిరసన ర్యాలీని చేపట్టారు.కారేపల్లిలోని సీపీఐ(ఎం) కార్యాలయం నుండి ప్రదర్శనగా బస్టాండ్ సెంటర్ చేరుకోని నిరసన తెలిపారు.ఈ నిరసన కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా సీపీఐ (ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణలు మాట్లాడుతూ..ఉప ముఖ్యమంత్రి నియోజవర్గం మధిర హత్యా రాజకీయలకు వేదికగా నిలుస్తుందని విమర్శించారు. ఎందరో సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలను కాంగ్రెస్ గుండాలు పొట్టపెట్టుకుంటున్నారన్నారు.ఆజాత శత్రువు, ప్రజాసమస్యలపై నిరంతర పోరాడే సీపీఐ(ఎం) నేత సామినేని రామారావును కత్తులతో పొడిచి హత్య చేయటం దుర్మార్గమన్నారు. హత్య జరిగి ఐదు రోజులు గడిచినా నిందుతులను పట్టుకోక పోవటంతో ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. హత్యకు కారకుల్కైన వారు గ్రామంలోనే తిరుగుతున్న అదుపులోకి తీసుకోకపోవడం కాంగ్రెస్ ద్వంద్వ నీతికి నిదర్శనమని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం పోలీసులు నిందితులను శిక్షించకపోతే ఆందోళనలను ఉదఅతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు, బానోత్ బన్సీలాల్, కొండబోయిన ఉమావతి, సీనియర్ నాయకులు తలారి దేవప్రకాష్, కరపటి సీతారాములు, తుమ్మోజు రామ్మూర్తి, ముక్కా సీతారాములు, కరపటి రాంబాయమ్మ, మండల కమిటీ సభ్యులు సురబాక ధనమ్మ, రేగళ్ల మంగయ్య, పండగ కొండయ్య, జీ. వెంకన్న, అజ్మీర శోభన్ బాబు, కల్తీ రామచంద్రయ్య, పాపినేని నాగేశ్వరరావు, తేజావత్ చందర్, బీఆర్ఎస్ నాయకులు మాజీ జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, కారేపల్లి సొసైటీ ఉపాధ్యక్షులు మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

# సామినేని హత్య కేసులో నిందితులను వెంటనే రిమాండ్ చేయాలి...సీపీఎం



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఖమ్మం రూరల్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీపీఎం మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు,రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సామినేని రామారావు హత్య కేసులో ఉన్న నిందితులను గుర్తించి వెంటనే రిమాండ్ చేయాలని సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ పోలీస్ శాఖను డిమాండ్ చేశారు.సామినేని రామారావు హత్యకు నిరసనగా మంగళవారం ఖమ్మం రూరల్,ఖమ్మం డివిజన్ కమిటీల ఆధ్వర్యంలో జడ్పీ సెంటర్లో బహిరంగ సభ నిర్వహించారు.ఈ బహిరంగ సభకు ఖమ్మం రూరల్ మండలం నుంచి సీపీఎం శ్రేణులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయుడుపేట వద్ద ఏర్పాటు చేసిన సభలో బండి రమేష్ మాట్లాడుతూ...74 ఏళ్ల వయసు ఉన్న సామినేని రామారావును కాంగ్రెస్ గుండాలు హత్య చేయడం దుర్మార్గమన్నారు. పాతర్లపాడు గ్రామంలో సీపీఎం పార్టీకి పూర్వవైభం వస్తుందని,తమకు సర్పంచ్ గెలిచే అవకాశాలు లేవని కాంగ్రెస్ భావించి సీనియర్ నాయకుడిని హత్యగావించడం దుర్మార్గమన్నారు.డిప్యూటీ సీఎం భట్టి నైతిక బాధ్యత వహించి తన ఉప ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. హత్య జరిగి ఐదు రోజులవుతున్న పోలీస్ శాఖ నిందితులను గుర్తించడంలో జాప్యం ఏంటని విమర్శించారు. ఘటన స్థలికి వచ్చిన ఖమ్మం సీపీ వెంటనే దోషులను అరెస్టు చేస్తామని ఇచ్చిన హామీ ఏమైందన్నారు.అధునాతనమైన సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిన దోషులను గుర్తించకపోవడం దారుణం అన్నారు. హత్య కేసులో ఉన్న నిందితులను గుర్తించకపోతే సీపీఎం ఆధ్వర్యంలో మంత్రుల కార్యాలయాలు ముట్టడిస్తామని హెచ్చరించారు .నాయుడుపేట నుంచి బయలుదేరిన ర్యాలీ మయూరి సెంటర్ మీదుగా జడ్పీ సెంటర్ కు చేరుకుంది.అనంతరం బహిరంగ సభ ఏర్పాటు చేశారు.ఈ ర్యాలీలో సీపీఎం నాయకులు ఉరడీ సుదర్శన్ రెడ్డి,నంద్ర ప్రసాద్,పొన్నెకంటి సంగయ్య,నందిగామ కృష్ణ,తోట పెద్ద వెంకటరెడ్డి,ప్రతాపనేని వెంకటేశ్వర్లు,పెరుమాళ్ళపల్లి మోహన్ రావు,భూక్య నాగేశ్వరరావు,పెండ్యాల సుమతీ,టేకుమట్ల సీతమ్మ,కొండం కరుణాకర్, జక్కంపూడి కృష్ణ,దుండిగల నాగయ్య,వెంకటేశ్వర్లు ఏపూరి మైసూర్, చామకూరి రవీందర్,రేగళ్ల రామయ్య,చిలువేరు సత్యనారాయణ,పొన్నం వెంకటరమణ, అద్దంకి తిరుమలయ్య, వల్లూరి సీతారాంరెడ్డి, గుద్దటి నాగయ్య, ధనియాకుల రామయ్య,దొడ్డ వెంకటప్పయ్య, పెంట్యాల నాగేశ్వరరావు, తూమాటి బాబు, గోగుల శ్రీనివాసరావు, దగ్గుపాటి వైకుంఠం, జింక బాలరాజు,నంబూరి నారాయణరావు, వేల్పుల శ్రీనివాసరావు,మొరబోయిన పుల్లయ్య,నందిగామ నాగరాజు,కస్తాల ఆంథోనీ,భూక్య కృష్ణ,చెరుకూరి రామకృష్ణ,అనంత శేషగిరి,మల్లెబోయిన రాజశేఖర్,పగిడిపల్లి వెంకట్రావు,వరగాని మోహన్ రావు,ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాదులో నవంబర్ 7న జరిగే పెన్షనర్ల మహా ధర్నాకు తరలిరండి



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
మార్చి 2024 నుండి రిటైర్డ్ ఉద్యోగులకు రావలసిన ఆర్థిక ప్రయోజనాలను ఇవ్వకుండా. కాలయాపన చేస్తూ వారిని మానసిక వేదనకు గురి చేస్తున్నందున ఎంతోమంది రిటైర్డ్ ఉద్యోగులు అనారోగ్యంతో మరణిస్తున్నారని అయినా ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేకపోవడంతో ఈనెల 7న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేదరమెట్ల సుబ్బయ్య జిల్లా కార్యదర్శి తాళ్లూరు వేణు తెలిపారు. మంగళవారం స్థానిక పెన్షనర్స్ భవన్లో శీలం ప్రతాపరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకపోవడంతో రాష్ట్రంలోని 33 జిల్లాల పెన్షనర్లు ఈనెల 7న ఇందిరా పార్కు వద్ద నిరసన ధర్నాను చేపట్టారని ఈ మహా ధర్నాలు జిల్లాలోని రిటైర్డ్ ఉద్యోగులంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. పెన్షనర్లకు ఆరోగ్య కార్డులను మంజూరు చేసి వాటిని అన్ని ఆసుపత్రులలో అమలయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పెండింగ్లో ఉంచిన పెన్షనర్ల ప్రయోజనాలను విడుదల చేయాలని ప్రతి నెల 700 కోట్లు మంజూరి చేస్తానని ప్రకటించిన ముఖ్యమంత్రి గారి ఉత్తర్వులను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువతి

## –అండగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్





**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
మంగళవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి లో గల బారుగూడెం 18 వ వార్డు కి చెందిన మున్సిపల్ కార్మికుడు గుద్దటి.దండోరా కుమార్తె కవిత ఇటీవల రోడ్డు ప్రమాదాని కి గురై కుడి చెయ్యి విరిగిపోయి హాస్పిటల్ లో చికిత్స చేయించుకొని బారుగూడెం లోని వారి స్వగృహనీకి రాగ, స్థానిక కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టి కి తీసుకు రాగ , ఆ యువతి స్వగృహనికి వెళ్లి ప్రస్తుతం తన ఆరోగ్య పరిస్థితి ని తెలుసుకొని తనకు తన కుటుంబానికి మనో ధైర్యం చెప్పి వారికి కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళల అండగా ఉంటుందని భరోసా కల్పించారు. తన వంతు సహాయంగా అయిదు వేల రూపాయలు అందించారు. వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటి డైరెక్టర్ లు కొంపల్లి. మహేష్, ఎన్ పి చారి,మాజి సర్పంచ్ పల్లెర్ల. పాండు,స్థానిక కాంగ్రెస్ నాయకులు మారబోయిన. అజయ్ కుమార్, ఎన్నబోయిన. లక్ష్మీనారాయణ, బొడ్డు. మల్లేశం, ఎన్నబోయిన. నాగరాజు, కుటుంబరావు, కోటయ్య, అంజయ్య, పరమేష్, సాయి,మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి. వెంకన్న, సురేష్ రెడ్డి, శేష్ రెడ్డి, భద్ర చారి మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతిశీల ఉద్యమాలను ఉధృతం చేద్దాం

**– మతోన్మాద ఫాసిజాన్ని అడ్డుకుందాం.**

**–23వ మహాసభ ల సందర్భంగా విద్యార్థుల భారీ ర్యాలీ– సభ.**

**–పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు కె పృథ్వి.**




**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
దేశానికి ప్రమాదకరంగా మారుతున్న కుల, మతోన్మాద ఫాసిజాన్ని అడ్డుకునేందుకు విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని ప్రగతిశీల భావజాల వ్యాప్తోద్యమాలను బలోపేతం చేయాలని పిడియస్ యు రాష్ట్ర అధ్యక్షుడు కె పృథ్వి పిలుపునిచ్చారు.మంగళవారం పి.డి.ఎస్.యు. 23వ జిల్లా మహాసభల సందర్భంగా ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణంలో వేలాది మంది విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించబడింది. బాలికల జూనియర్ కాలేజీ నుండి ప్రారంభమైన ర్యాలీ జె.వి.ఆర్. డిగ్రీ కాలేజీ, ఎస్.బి.ఎస్. జూనియర్ కళాశాల మీదుగా రింగ్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది. అనంతరం జెండా ఆవిష్కరణను జిల్లా అధ్యక్షుడు తిప్పరపు లక్ష్మణ్ నిర్వహించారు.ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు. ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగూరి వెంకటేష్ విప్లవ విద్యార్థి ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరుల స్మారకార్థం రెండు నిమిషాల మౌనం పాటించి, విప్లవ జోహార్లు అర్పించారు. నీలం రామచంద్రయ్య భవనంలో జరిగిన జిల్లా మహాసభల కు అధ్యక్షత జిల్లా మహాసభల కువహించిన జిల్లా అధ్యక్షుడు తిప్పరపు లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ “భూమి, భుక్తి, విముక్తి కోసం, కులం, మతం, దోపిడీ, పీడన, ఆర్థిక అసమానతలు లేని సమానత్వ సమాజం కోసం పోరాడిన వీరుల త్యాగాలు వెలకట్టలేనివి. విప్లవకారులు మరణించినప్పటికీ ప్రజా పోరాటాల్లో చిరస్థాయిగా జీవిస్తారు” అన్నారు.భారత పార్లమెంటరీ పాలనకు 78 సంవత్సరాలు గడిచినా ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు అందించడంలో విఫలమైందని, దేశంలో పేదరికం, నిరుద్యోగం, ఆకలి చావులు కొనసాగుతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను కార్పొరేట్ శక్తుల చెరలోకి నెట్టేస్తున్నాయి. దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలను విద్యారంగానికి దూరం చేసే కుట్రలు




జరుగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచింది కానీ పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయడంలో విఫలమైంది” అన్నారు.విద్యార్థి అమరవీరుల పోరాటస్ఫూర్తితో నేటి విద్యార్థులు ముందుకు సాగి శాస్త్రీయ విద్య, సమానత్వ సమాజ స్థాపన కోసం ఉద్యమించాల్సిన అవసరాన్ని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఆవుల అశోక్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ఏ వెంకన్న, పౌరహక్కుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు, రైతు సంఘం డివిజన్ కార్యదర్శి బీరేలి లాజర్, వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శి గంట శ్రీనివాస్, మీడియా షో రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు, అమర్లపూడి శరత్ సందేశాలు ఇవ్వడం జరిగింది. పి.డి.ఎస్.యు. నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు ఈ జిల్లా నాయకుడు శశి, ఫాషా, యశ్వంత్,అశోక్,శ్రీను, వెంకటేష్ సుశాంత్ హరి సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

# జె.వి.ఆర్ ఓసి పి ఓ ప్రహ్లాద్ కు శుభాకాంక్షలు తెలిపిన ఐఎన్టీయూసీ తీగల క్రాంతి కుమార్

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
స్థానిక సింగరేణి జె.వి.ఆర్ ఓసి ప్రాంగణంలో జె.వి.ఆర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహ్లాద్ అడిషనల్ జనరల్ మేనేజర్ గా ప్రమోషన్ పొందిన సందర్భంగా ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ పాల్గొని అడిషనల్ జనరల్ మేనేజర్ ప్రహ్లాద్ ను అభినందిస్తూ పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. సింగరేణి సంస్థ ప్రగతికి వెన్నెముకగా నిలిచే కార్మిక వర్గానికి మెరుగైన ప్రయోజనాలు కల్పిస్తూ నిర్దేశించిన ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాల సాధనలో స్ఫూర్తి దాయకమైన విజయాలతో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించారని సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతికుమార్ అభినందిస్తూ సింగరేణిలోనే అత్యధికంగా జే.వి.ఆర్ ఓసి నుండి సుమారు 15 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధనకు అధికారులు , ఉద్యోగుల సమన్వయంతో జే.వి.ఆర్ ఓసి వార్షిక లక్ష్యం ఉత్పత్తి సాధనకు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. అదేవిధంగా సత్తుపల్లి సింగరేణి ప్రభావిత ప్రాంత ప్రజల



సమస్యల పరిష్కారానికి పై అధికారులతో సంప్రదించి ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ బ్రాంచ్ నాయకులు నాగ ప్రకాష్ , బాలాజీ ఫిట్ సెక్రటరీ కిష్టారం ఓసి , నాగేశ్వరరావు ఫిట్ సెక్రటరీ జే.వి.ఆర్ సి.హెచ్.పి , జే.వి.ఆర్ ఓసి మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ ఖాజా మొయినుద్దీన్ , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి , సురేష్ , రఘువీర్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగేంద్రరావు , నాయకులు సందీప్ , రషీద్ , రఫీ , మురళి , శివ , మొయినుద్దీన్ , రాంసింగ్ , ఇక్బాల్ , శ్రీకాంత్ , మంగీలాల్ , సాదిక్ , షరీకు బాబు , రాంబాబు , రవి శంకర్ , గోపి , దాసరి శ్రీనివాస్ , బాలకృష్ణ , చెరుకు రాజు , మోసిన్ ఇతర ముఖ్య నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలి

**–మండల విద్యాశాఖాధికారి.బీ.చలపతిరావు**






**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి.బీ.చలపతిరావు సూచించారు.మండలం లోని కొత్తకొత్తూరు ఎస్ఎఫ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి క్రీడల ముగింపు సందర్భంగా విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం విద్య తో పాటు, క్రీడలను ప్రోత్సాహిస్తుందని అన్నారు.క్రీడల వలన విద్యార్థుల మధ్య స్నేహభావం పెంపొందించుకోవచ్చునని పేర్కొన్నారు. దేహదారుఢ్యం కు ఎంతోగానే దోహదపడుతాయని అన్నారు.క్రీడలలో గెలుపు ఓటములు సహజమని అన్నారు.గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఎదగాలని ఆకాంక్షించారు.ప్రభుత్వం అందించే ప్రోత్సాహం తో క్రీడలలో ప్రతిభ ను చూపాలని అన్నారు.క్రీడల నిర్వహణ కోసం శ్రమించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వి వెంకటేశ్వర్లు,ఏఎస్ఐ కోటేశ్వరరావు,వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్ మిక్కిలి జోసెఫ్ ప్రగతి,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణులకు ప్రత్యేక గుర్తింపు గౌరవం ఉండాలి

**– నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక నగర అధ్యక్షులు యలమందల జగదీష్**

**–నాయి బ్రాహ్మణుల ప్రతి షాపుకి రేట్ల పట్టిక, ఐడి కార్డులు పంపిణీ**





**ఖమ్మం,, సూర్య (మేజర్ న్యూస్):**
తరతరాలుగా సమాజ సేవే లక్ష్యంగా కులవృత్తిని నమ్ముకుని పనిచేస్తున్న నాయి బ్రాహ్మణులకు ప్రత్యేక గుర్తింపు గౌరవం ఉండాలని నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక నగర అధ్యక్షులు యలమందల జగదీష్ అన్నారు. ఖమ్మం నగరంతో పాటు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని నాయి బ్రాహ్మణులకు తన సొంత ఖర్చులతో ఏర్పాటుచేసిన ఐడి కార్డులతో పాటు రేట్ల పట్టికను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ మాట్లాడుతూ.. నాయి బ్రాహ్మణులు తమ కులవృత్తిని కాపాడుకుంటూ సమాజంలో గౌరవంగా ఉండేందుకు ఐకమత్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనాదిగా వస్తున్న కులవృత్తిని సమాజ సేవలో భాగంగా జీవనోపాధి కొరకు మాత్రమే నాయి బ్రాహ్మణులు పనిచేస్తున్నారని స్పష్టం చేశారు. కానీ ఆర్థిక సంపాదనే ధ్యేయంగా కొన్ని కార్పొరేట్ శక్తులు నాయి బ్రాహ్మణుల చేతుల్లో ఉన్నటువంటి కులవృత్తులను కొల్లగొట్టి, వ్యాపారం ఎవరైనా ఎక్కడైనా చేయవచ్చు అనే కుటిల బుద్ధితో వ్యాపారాలు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాయని వాటన్నింటినీ ఎదుర్కోవటానికి నాయి బ్రాహ్మణులు సిద్ధంగా ఉండాలని గుర్తు చేశారు. కార్పొరేట్ శక్తులు చేసేది వ్యాపార దృక్పథమే కానీ సమాజానికి మేలు చేసేదిగా ఉండదని, ప్రజలు కూడా గమనించాలని పేర్కొన్నారు. నాయి బ్రాహ్మణులు ప్రతి కార్యాన్ని కూడా స్వయాన ఇంటికి వెళ్లి సేవలు అందిస్తారని అందుకే నాయి బ్రాహ్మణులకు సమాజంలో గుర్తింపు, గౌరవం ఉంటుందని తెలియజేశారు. అనంతరం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ లో ఉన్న నాయి బ్రాహ్మణ సోదరులందరికీ షాపు షాపుకి రేట్ల పట్టిక, షాపులలో పనిచేసే వారికి యలమందల జగదీష్ తన సొంత ఖర్చులతో ఏర్పాటుచేసిన సంఘ ఐడీ కార్డ్స్ ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా నగర అధ్యక్షులు యలమందల జగదీష్ ను సంఘ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సంధ్యాల నరసింహారావు, నగర ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాసరావు, సంఘ సభ్యులు, నగర ఉపాధ్యక్షులు శ్రీరాముల విజయ్, నగర సహాయ కార్యదర్శి సురభి సందీప్, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి, వరంగల్ క్రాస్ రోడ్డు అధ్యక్షులు మాదాపూర్ సైదులు, ప్రధాన కార్యదర్శి శ్రీరాముల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

బుధవారం 05 నవంబర్ 2025

# సిపిఎం నాయకుడి హత్య పార్టీ నాయకుల నిరసన!



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్:**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏ నియోజకవర్గంలో లేని హత్యల పరంపర కేవలం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రాతినిధ్యం వహిస్తున్న మధిరలోనే ఎందుకు కొనసాగుతోందని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్రావు ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర మాజీ కార్యదర్శి, చింతకాని మండలం పాతర్లపాడుకు చెందిన సామినేని రామారావు హత్య జరిగి ఐదురోజులు అవుతున్నా నిందితులను తేల్చటంలో పోలీసుశాఖ, సీపీ నిర్లక్ష్యం వహిస్తున్నాడని ధ్వజమెత్తారు. హంతకులను కాపాడే రీతిలో విచారణ సాగుతోందని ఆరోపించారు. నిందితులను వదిలి బాధితులను ఇబ్బంది పెట్టే రీతిలో ఎంక్వైరీ ఉందన్నారు. రాజ్యాంగ బద్ధంగా, న్యాయబద్ధంగా విచారణ సాగకపోతే పోలీసు కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. రామారావు హత్యకేసు విచారణ సాగుతున్న తీరుకు నిరసనగా సీపీఐ(ఎం) ఖమ్మం డివిజన్ కమిటీ, ఖమ్మం రూరల్ మండల కమిటీల ఆధ్వర్యంలో నగరంలో మంగళవారం నిరసన ప్రదర్శన చేపట్టారు. స్థానిక పాతబస్టాండ్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ వైరా రోడ్డుమీదుగా జడ్పీ సెంటర్ వరకు సాగింది. ఈ సందర్భంగా పార్టీ ఖమ్మం డివిజన్ కార్యాదర్శి వై. విక్రమ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో పార్టీ జిల్లా కార్యదర్శి మన్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేశ్తో కలిసి పోతినేని సుదర్శన్ రావు మాట్లాడారు. ఓ మంచి విప్లవకారుడైన రామారావును అక్టోబర్ 31వ తేదీన హత్యచేశారని తెలిపారు. మధిర నియోజకవర్గంలో కొనసాగుతున్న హత్యల పరంపరలో భాగంగా కాంగ్రెస్ గూండాలు కుట్ర పన్ని హత్యచేశారన్నారు. ఈ హత్య జరిగి ఇప్పటికీ ఐదురోజులు అవుతోందని, ఘటన చోటుచేసుకోగానే పోలీసు క్లూస్ టీంలు, డాగ్ స్క్వాడ్లు: వచ్చాయని, సీపీ సునీల్ దత్ వచ్చి కేసును వెంటనే ఛేదిస్తామన్నారు. ఈ కేసు విషయంలో పోలీసుశాఖ వ్యవహరిస్తున్న తీరు అత్యంత దుర్మార్గంగా ఉందని విమర్శించారు. 'నిందితులు ఫలానా వాళ్లు... వాళ్లను పట్టుకుని శిక్షించండి' అని రామారావు భార్య స్వరాజ్యం స్వయంగా పిటీషన్ ఇచ్చారని తెలిపారు. రామారావు గారి భార్య నిందితులు ఎవరని పేర్కొన్నారో.... వారందరూ గ్రామంలోనే ఉన్నారని చెప్పారు. కానీ పోలీసు విచారణ రామారావు కుటుంబంపై సాగుతోందా? లేక నేరస్తులను పట్టుకోవాలనే రీతిలో విచారణ చేస్తున్నారా? అని ప్రశ్నించారు. పోలీసుశాఖ వ్యవహరించే తీరు ముద్దాయిలను కాపాడే పద్ధతిలో ఉందన్నారు. భట్టి ఎప్పుడైతే ప్రధాన పదవుల్లోకి వస్తారో... అప్పుడు మధిర నియోజక వర్గంలో కాంగ్రెస్ గూండాలు ప్రజా నాయకులను చంపివేయటమే లక్ష్యంగా పనిచేస్తున్నారని ధ్వజమెత్తారు. పందిళ్లపల్లిలో అలవాల శ్రీనివాస్, గోవిందాపురం (ఎల్)లో ఎర్రబోయిన నాగేశ్వరరావు, ఇప్పుడు పాతర్లపాడులో సామినేని రామారావును అలాగే చంపివేశారన్నారు. పోలీసులు వ్యవహరిస్తున్న తీరుకు ... జరుగుతున్న హత్యలకు.. భట్టి విక్రమార్క పవర్లోకి రావడానికి మధ్య విడదీయరాని బంధం ఉందన్నారు. సీపీ సునీల్ దత్ దీనిని రాజకీయ హత్యగా పరిగణించడానికే సుముఖంగా లేరన్నారు. రాజకీయ హత్యగా పేర్కొనాలని ఎవరంటే.. వారిని ముద్దాయిగా చేస్తామని సీపీ హెచ్చరిస్తున్న తీరు అభ్యంతరకరం అన్నారు. హత్య జరిగి ఐదురోజులైంది... మీరూ వచ్చారు.. మీ కుక్కలు వచ్చాయి... మీ క్లూస్ టీంలు వచ్చాయి కదా..? ఏమి చేశారు ఇప్పటి వరకు... ఫలానా వాళ్లు ముద్దాయంటే వారిని అరెస్టు చేస్తామంటారా? అని నిలదీశారు. 'అధికార యంత్రాంగం ఉంది కదా... భట్టి విక్రమార్క ఉపముఖ్యమంత్రిగా ఉన్నారు కదా.. ఆయన మధిరకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు కదా... అక్కడి విచారణ పద్ధతిలో ఎంక్వైరీ చేస్తాం... పోలీసు పద్ధతిలో కాకుండా కాంగ్రెస్ రీతిలో నిర్వహిస్తాం.. నేరాన్ని తెలుసుకునే పద్ధతిలో విచారణ చేయమని' సీపీ గారు చెప్పండని ప్రశ్నించారు. పోలీసువారు అలాగే విచారిస్తే ప్రజలే విచారిస్తారు... వారే దోషులను తేల్చుతారు... శిక్షిస్తారు... జాగ్రత్త అని హెచ్చరించారు. ఎందుకు మీరు విచారణను కాలేజీలు, స్కూళ్లు, ప్రిన్సిపాళ్లు, బంధువులు, రామారావు కుటుంబానికి ఎందుకు పరిమితం చేస్తున్నారని ప్రశ్నించారు.






## దొంగలకు సద్దులు మోసే పద్ధతిలో విచారణ

దొంగలకు సద్దులు మోసే పద్ధతిలో విచారణ సాగుతోందని పోతినేని ధ్వజమెత్తారు. న్యాయమైన, రాజ్యాంగ పద్ధతిలో విచారణ చేస్తే సరేసరి... లేదంటే సీపీఐ(ఎం) సహించదని హెచ్చరించారు. "భట్టి విక్రమార్కను హెచ్చరిస్తున్నాం. మీరు ఉపముఖ్యమంత్రి అయిన తర్వాత మధిర నియోజకవర్గంలోనే హత్యలు ఎందుకు జరుగుతున్నాయో సమాధానం చెప్పాలి?, నేరస్తులు స్పష్టంగా చెబుతున్నారు... మాకు సారున్నారు... మాకు మేడం ఉన్నారు.. ఏమి చేసినా సార్, మేడం చూసుకుంటారు... అట్లాగే చూసుకుంటారా? హత్యలు, రౌడీయిజం, గూండాయిజం, అన్యాయం చేసినవాళ్లను ఇలాగే చూసుకుంటామంటే చెప్పండి... అప్పుడు ఎలా చూసుకోవాలో మేము కూడా చూసుకుంటాం... రాజ్యాంగబద్ధమైన పద్ధతుల్లో ఉండాలి తప్ప, చూసుకోవాలనే పద్ధతుల్లో మేము లేము చూసుకోవాల్సి వస్తే మాకూ చేతనవుతుంది. ఎట్లా చూసుకోవాలో.. చూసుకోవడానికి సిద్ధపడే పద్ధతిలో మేము లేం. కానీ అదే తప్పనిసరైతే తప్పక చూసుకుంటాం..." అని పోతినేని హెచ్చరించారు. పోలీసు యంత్రాంగం వెంటనే అప్రమత్తమై చర్యలు తీసుకోకపోతే ఇది ఇక్కడికే పరిమితం కాదన్నారు. మొత్తం పోలీసు కార్యాలయాలను ముట్టడిస్తామని సూచించారు. దోషులను తేలేదాకా... సరిగ్గా దోషులను నిర్ధారించి శిక్ష వేసే వరకూ ఆందోళనలు కొనసాగుతాయని, రామారావుకు విప్లవ జోహార్లు తెలుపుతూ ముగించారు.

## అధికార పార్టీ హంతకులను తప్పించే యత్నం: నున్నా నాగేశ్వరరావు

అధికార పార్టీకి చెందిన హంతకులను కేసు నుంచి తప్పించే ప్రయత్నం జరుగుతోందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. ఈ హత్యకు డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. హత్యలను ఆపు చేయించకపోతే మూల్యం తప్పదన్నారు. విచారణ ప్రారంభం కాకముందే రాజకీయ హత్య కాదు అని సీపీ ఎలా అంటారని ప్రశ్నించారు. హత్య, మాఫియా రాజకీయాలను ఖండించాలని పిలుపునిచ్చారు. హంతకులను పట్టుకునే దాకా సీపీఐ (ఎం) నిద్రపోదు అన్నారు. ఉద్యమాలతోనే సమాధానం చెబుతామన్నారు. హత్యా నిందితులు మీ పక్కనే ఎందుకు తిరుగుతున్నారని పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేశ్ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి పద్మ, వన్డేన్, టూటౌన్, త్రీటౌన్, ఖానాపురం హవేలీ, రఘునాథపాలెం, ఖమ్మం రూరల్ మండలాల కార్యదర్శులు నాగుల్ మీరా, బోడపట్ల సుదర్శన్, భూక్యా శ్రీనివాసరావు, దొంగల తిరుపతిరావు, ఎస్. సవీన్రెడ్డి, ఊరడి సుదర్శన్రెడ్డి, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మీరాసాహెబ్, సంద్ర ప్రసాద్, మెరుగు సత్యనారాయణ, మెరుగు రమణ, బండారు రమేశ్, ఎంఎ జబ్బార్, తుమ్మా విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో సమస్యల పరిష్కరించండి...సీపీఎం

**ఖమ్మం రూరల్ సూర్య**

**మేజర్ న్యూస్ :**



ఖమ్మం రూరల్ నూతనంగా ఏర్పడిన ఏదులాపురం మున్సిపాలిటీలో సమస్యలు తాండవం చేస్తున్నాయని ,వెంటనే పరిష్కరించాలని సీపీఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి అధికారులను డిమాండ్ చేశారు. మున్సిపాలిటీలో సమస్యల పరిష్కరించాలని కోరుతూ పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మంగళవారం ఖమ్మం కార్పోరేషన్ కార్యాలయంలోని సుడా ప్లానింగ్ అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ...మున్సిపాలిటీ పరిధిలోని పలు గ్రామాల్లో వర్షం వస్తే రోడ్లు గుంతల మాయమై,రోడ్ల వెంట బురద ఉంటూ, డ్రైనేజీలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వీధిలైట్లు సరిగా వెలగడం లేదని,అక్టోబర్, నవంబర్ మాసాల్లో కూడా వర్షాల పడటంతో సీజనల్ వ్యాధులు,అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందని గ్రామాల్లో ఫాగింగ్ చేయించాలని కోరారు. ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు పెరిగి నివాసాల్లో ఉంటున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,ఖాళీ ప్రదేశాల్లో చెత్తను తొలగించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ప్లానింగ్ అధికారి సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు నందిగామ కృష్ణ,ప్రతాపనేని వెంకటేశ్వర్లు,గోగుల శ్రీనివాసరావు,బైరు సత్యనారాయణ,జింక బాలరాజు,నాగాటి రాంబాబు,దగ్గుపాటి వైకుంఠం,దుండిగల వెంకటేశ్వర్లు,శానం వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కళ ఉత్సవ్ పోటీలకు తెల్దారుపల్లి విద్యార్థిని నేహా ఎంపిక...

**ఖమ్మం రూరల్ సూర్య**

**మేజర్ న్యూస్ :**





ఖమ్మం రూరల్ ఈనెల 6,7 తేదీల్లో హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ పోటీలకు మండలంలోని తెల్దారుపల్లి గ్రామానికి చెందిన జి.నేహా అనే పదవ తరగతి విద్యార్థిని జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. జిల్లా విద్యాశాఖ మంగళవారం నిర్వహించిన జిల్లా స్థాయి కళా ఉత్సవ్-2025 పోటీల్లో నేహా జిల్లా స్థాయి విజువల్ ఆర్ట్స్ 2డీ విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా నేహా పర్యావరణం-పరిరక్షణ అనే అంశంపై గీసిన చిత్రంతో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.శాంతి సుధా తెలిపారు. ఈ సందర్భంగా నేహా ను,విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత తనదైన శైలిలో వెలికి తీస్తున్న ఆర్ట్ టీచర్ పాము నాగేశ్వరరావును గ్రామస్తులు,ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. వారిని అభినందించిన వారిలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ సుధా,గ్రామ పెద్దలు తమ్మినేని కోటేశ్వరరావు,విజయలక్ష్మి,మాజీ సర్పంచ్ సిద్దినేని కోటయ్య,సీపీఎం నాయకులు జక్కంపూడి కృష్ణ,దరిపల్లి కోటయ్య,యల్లంపల్లి నాగయ్య,మడిపల్లి వెంకన్న,మల్లెబోయిన రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

# హెల్పింగ్ హ్యాండ్స్, రీచ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ భారీ ర్యాలీ

**-పాల్గొన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు**
**-ముఖ్య అతిథులుగా తహశీల్దార్ రవికుమార్, ఎంపీడీవో జశ్వంత్ కుమార్ ,మండల వైద్యాధికారి సాయికుమార్, ఎస్సైలు నాగారాజు, శ్రీ దివ్య,గ్లోబల్ రెయిన్ , జేవీఆర్ కళాశాలల కరస్పాడెంట్ మహ్మద్ ఎర్షాద్ అహ్మద్**



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**
మండల కేంద్రంలో మంగళవారం హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్, రీచ్ ఫౌండేషన్ ఆధర్యంలో మండల కేంద్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులతో జాతీయ జెండాలు చేతబూని భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రవికుమార్ మాట్లాడుతూ.. యువత డ్రగ్స్‌కు బానిస కావొద్దని పిలుపునిచ్చారు. జీవితం నాశనం చేసుకోవద్దు అని సూచించారు. ముఖ్యంగా తెలిసి తెలియని వయసులో డ్రగ్స్ మహమ్మారిన పడి జీవితం కొందరు నాశనం చేసుకోవడం చూడడం జరుగుతుందన్నారు. డ్రగ్స్ తీసుకోవడం వల్ల సమాజంలో విలువలు కోల్పోవడంతో పాటు, సామాజిక స్పృహ కోల్పోయి, తల్లిదండ్రులను సమాజంలో తల ఎత్తుకో లేనంత ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. ఎంపీడీవో జశ్వంత్ కుమార్ మాట్లాడుతూ... విద్యార్థులు, యువత ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. డ్రగ్స్ కు దూరంగా ఉండాలన్నారు. ఎస్సై నాగారాజు మాట్లాడుతూ.. డ్రగ్స్ సమాచారం ఏదైనా ఉన్నా సమీప పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలన్నారు. డ్రగ్స్ అలవాటుగా అయి వ్యసనంగా మారుతుందన్నారు. తనిఖీలలో డ్రగ్స్ దొరికితే తప్పకుండా కేసు నమోదు చేస్తామని తీవ్రంగా హెచ్చరించారు. విద్యార్థులతో నో డ్రగ్స్ ప్రతిజ్ఞ చేయించారు .ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి సాయికుమార్, గ్లోబల్ రెయిన్ , జేవీఆర్ కళాశాలల కరస్పాడెంట్ మహ్మద్ ఎర్షాద్ అహ్మద్, ప్రగతి విద్యాలయం కరస్పాడెంట్ కొక్కిరేణి సీతారాములు, కూసుమంచి ఉన్నత పాఠశాల ఇన్ చార్జి ప్రధానోపాధ్యాయురాలు జుబేదా బేగం, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ , లెక్చరర్స్, ఆర్గ నైజర్స్ బండారుపల్లి సాయి కుమార్ ,గంజి ఉదయ్,రాజేష్ ,రవీందర్,నరేందర్,వంశీ ,నాగరాజు,వినోద్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు మాజీ మంత్రి తీగుళ్లతో కలిసి

# యూసఫ్ గూడలో కాలినడకన విస్తృత ప్రచారం





**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**
బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రి,ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావు గౌడ్, సీనియర్ నాయకులు ఆశీస్ కుమార్ యాదవ్, పుస్తె శ్రీకాంత్ తదితర ప్రముఖులతో కలిసి యూసఫ్ గూడలో మంగళవారం సాయంత్రం కాలినడకన విస్తృత ప్రచారం నిర్వహించారు.ఎంపీ రవిచంద్ర, పద్మారావు గౌడ్,ఆశీస్ కుమార్ యాదవ్, శ్రీకాంత్ లు పార్టీ శ్రేణులు, అభిమానులు, మహిళలు, మైనారిటీలు పెద్ద సంఖ్యలో వెంట రాగా యూసఫ్ గూడ డివిజన్ లక్ష్మీనరసింహ నగర్, కృష్ణానగర్ తదితర చోట్ల పార్టీ అభ్యర్థి మాగంటి సునీతకు ఓటేసి గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.గల్లీ గల్లీ తిరుగుతూ ఇంటింటికి,షాపుల వద్దకు వెళ్లి గోడలు,గేట్లకు స్టికర్స్ అంటిస్తూ,కరపత్రాలు పంచుతూ, నమూనా ఇవీఎంలలో 3వ నంబరులో ఉన్న బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓట్లు వేసి విజయం చేకూర్చాల్సిందిగా ఎంపీ రవిచంద్ర, ఎమ్మెల్యే పద్మారావులు ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు పెద్ద పెద్ద గులాబీ జెండాలు చేతబట్టి,మెడలో కండువాలు వేసుకుని "జై తెలంగాణ జైజై తెలంగాణ","జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్","వర్థిల్లాలి వర్థిల్లాలి కేసీఆర్ నాయకత్వం వర్థిల్లాలి","బీఆర్ఎస్ కారు గుర్తుకే మన ఓటు","గెలిపిద్దాం గెలిపిద్దాం సునీతను భారీ ఓట్ల మెజారిటీతో గెలిపిద్దాం"అంటూ పెద్ద పెట్టున నినాదాలిస్తూ కాలినడకన ముందుకు సాగారు.సుమారు రెండు గంటల పాటు కొనసాగిన ఈ ప్రచార కార్యక్రమంలో కార్పోరేటర్ హేమ,పార్టీ సీనియర్ నాయకులు వాసాల వెంకటేష్, పర్వతం సతీష్,పవన్ రెడ్డి,మీర్ రహత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## వనజీవి రామయ్య.. సినిమా షూటింగ్ ప్రారంభోత్సవానికి ఎంపీ రఘురాం రెడ్డికి ఆహ్వానం

**హైదరాబాద్:సూర్య మేజర్ న్యూస్...**
పద్మశ్రీ పురస్కార గ్రహీత వనజీవి రామయ్య జీవిత చరిత్ర ఆధారంగా ప్రముఖ నటుడు బ్రహ్మాజీ ప్రధాన పాత్రలో తెరకెక్కనున్న సినిమా షూటింగ్ ప్రారంభోత్సవానికి రావలసిందిగా కోరుతూ..ఆ చిత్రం బాధ్యులు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డిని ఆహ్వానించారు. చిత్ర దర్శకులు వేముగంటి, ఖమ్మం నగరానికి చెందిన ఈ మూవీ మ్యూజిక్ డైరెక్టర్ బల్లేపల్లి మోహన్ మంగళవారం హైదరాబాద్ లోని ఎంపీ నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈనెల 21వ తేదీన బల్లేపల్లి లోని నేచర్ వ్యాలీలో జరిగే షూటింగ్ ఆరంభ వేడుకకు తప్పక హాజరు కావాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. లక్షలాది మొక్కలు నాటి, వాటి సంరక్షణకు జీవితాన్ని అంకితమిచ్చిన గొప్ప వ్యక్తి వనజీవి రామయ్య జీవిత చరిత్ర ఆధారంగా సినిమా అంటే.. భావితరాలకు స్ఫూర్తి నింపేలా ఉండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.



## రైతులను ఆదుకోవాలి....

# పంట నష్టం పరిహారం అందజేయాలి...సీపీఎం





**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఖమ్మం రూరల్మోంథ తుఫానుకు తీవ్రంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సీపీఎం పాలేరు డివిజన్ నాయకుడు భూక్య నాగేశ్వరరావు అధికారులను విజ్ఞప్తి చేశారు.అకాల వర్షంకు దెబ్బతిన్న మొక్కజొన్న,మిర్చి, వరి,పత్తి పంటలను పరిశీలించేందుకు అధికారులు మండలంలోని పిట్టల వారి గూడెం,తనగం పాడు,కస్నా తండాకు మంగళవారం వచ్చిన పాలేరు నియోజకవర్గ వ్యవసాయ అధికారి అపర్ణ,ఖమ్మం రూరల్ మండల వ్యవసాయ అధికారి ఉమా నగేష్ తో నాగేశ్వరరావు మాట్లాడారు.చేతికి వచ్చిన పంట వర్షం పాలు కావడంతో రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని,వర్షం దెబ్బకు పంట మొత్తం నష్టపోయిందని,ఎకరాకు 50 వేల నుంచి లక్ష రూపాయలు వరకు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎకరాకు పాతికవేల రూపాయలకు తగ్గకుండా నష్టపరిహారం అందించాలని విజ్ఞప్తి చేశారు.సానుకూలంగా స్పందించిన అధికారులు నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు అవిరేణి గురవయ్య,శీలం రామయ్య,గడ్డిపోగుల పాపారావు,బెడదల వెంకటేశ్వర్లు,చెక్కల బాలకృష్ణ పాల్గొన్నారు.

## అట్టహాసంగా ప్రారంభమైన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
కార్తీక పౌర్ణమి సందర్భంగా నేలకొండపల్లి మండలం లోని రాజేశ్వరపురం లో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు మంగళవారం రాత్రి అట్టహాసంగా ప్రారంభమైయ్యాయి.ఈ పోటీలను మాజీ సర్పంచ్ ఎర్రబోయిన నర్సయ్య, కాంగ్రెస్ నాయకులు అడపాల రామారావు లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాలలో క్రీడలు జాతీయ స్థాయి వరకు రాణించాలని సూచించారు. యువత మధ్య స్నేహాభావం పెంపొందిస్తుందని అన్నారు. కనుమరుగవుతున్న గ్రామీణ క్రీడలను కాపాడాల్సిన భాద్యత నేటి యువత పై ఉందని అన్నారు.జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు సహకరిస్తున్న ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ చిట్యాల రమేష్,యం.సుధీర్,పగిళ్ల ఆశోక్, వెంకన్న .రెడ్డబోయిన నవీన్,ఎన్. బాబు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సూర్య దినపత్రికలో పనిచేయుటకు
కొత్తగూడెం టౌన్, కొత్తగూడెం అర్బన్, కొత్తగూడెం కలెక్టరేట్, పాల్వంచ రూరల్, భద్రాచలం టౌన్, మణుగూరు రూరల్, చంద్రుగొండ
వివరాలకు : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో : మహమ్మద్ షఫీ
సెల్: 97047 43255

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com



భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం 05, నవంబర్ 2025

# పాఠశాల అభివృద్ధికి ప్రధానోపాధ్యాయుని పాత్ర కీలకం

## జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్



2 లో..



కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్) : పాఠశాలల అభివృద్ధికి ప్రధానోపాధ్యాయుల పాత్ర మరియు వారి కృషి కీలకమని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. మంగళవారం సుజాతనగర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా ఆయన పాఠశాల నిర్వహణ, పరిశుభ్రత, విద్యార్థుల హాజరు, సౌకర్యాలు వంటి అంశాలను సమీక్షించారు. స్వచ్ఛత కాంపైన్ 5.0 కార్యక్రమం కింద పాఠశాలలో చేపట్టిన శుభ్రతా చర్యల గురించి ఉపాధ్యాయులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

# జిన్నింగ్ మిల్లులు యథావిధిగా కొనసాగించాలి

- రైతుల ప్రయోజనాల దృష్ట్యా బంద్‌లో ఎవరూ పాల్గొనరాదు
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

3 లో..



## ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటా

-గాయపడిన శ్రీనివాసును పరామర్శించిన రేగా



3 లో..

# అధ్వానంగా పడమటి నర్సాపురం కాలనీ వీధులు

- ఇబ్బంది పడుతున్న కాలనీ వాసులు
- అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని వినతి



2 లో..

# 2017లో వెళ్ళింది..2025లో వచ్చింది

చనిపోయిందనుకుని...
కర్మలు కూడా చేసాం
-ఎనిమిదేళ్ల తర్వాత ఇంటికి వచ్చిన తల్లి
-అమ్మ కోసం వెతకని చోటు లేదు..కానీ అమ్మ తిరిగి వచ్చింది
-ఆనందంలో కుటుంబ సభ్యులు



2 లో..



మణుగూరు ఆర్ సి/పినపాక, సూర్య(మేజర్ న్యూస్) - ఎనిమిది సంవత్సరాల క్రితం తన తల్లిగారి ఇంటికి అశ్వాపురం మండలంలోని నెల్లిపాక బంజర అని చెప్పి వెళ్లిన జల్లారపు కోటమ్మ మళ్లీ తిరిగి నాలుగు రోజుల క్రితం తన సొంత గ్రామమైన ఏడూళ్ల బయ్యారం చేరుకోవడంతో అందరూ ఒకప్రక్క ఆశ్చర్యపోయినా ఆనందం వ్యక్తం చేశారు. కోటమ్మ గర్భిణీగా వున్నప్పుడు జరిగిన ఓ ప్రమాదంలో కొంత మతిస్థిమితం వచ్చిందని కుటుంబ సభ్యులు తెలిపారు.

# పాఠశాల అభివృద్ధికి ప్రధానోపాధ్యాయుని పాత్ర కీలకం




ఈ రోజున పాఠశాలలో ఏఏ పనులు చేపట్టారని ఉపాధ్యాయులను అడిగి, ఈ రోజున చేయవలసిన పనులు సక్రమంగా జరగకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపడుతున్న ప్రతి విద్యా కార్యక్రమాన్ని పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయుల సమన్వయంతో, విద్యార్థుల భాగస్వామ్యంతో, తల్లిదండ్రుల సహకారంతో అమలు చేసినప్పుడు మాత్రమే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధి అనేది కేవలం భవన నిర్మాణం లేదా వసతుల పెంపు కాదు, అది ఒక సమగ్ర ప్రక్రియ. అందులో ప్రధానోపాధ్యాయుడు కీలక నాయకత్వ పాత్ర పోషించాలి. విద్యా ప్రమాణాలు, క్రమశిక్షణ, పరిశుభ్రత, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం ఇవన్నీ ప్రధానోపాధ్యాయుని దిశానిర్దేశంపై ఆధారపడి ఉంటాయన్నారు. పాఠశాలలోని టాయిలెట్లను పరిశీలించిన కలెక్టర్, కొన్ని టాయిలెట్లు మూసివేసి తాళం వేసి ఉంచినట్లు గమనించి అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత కోసం అందుబాటులో ఉన్న వసతులను వినియోగించకపోవడం నిర్లక్ష్యమని పేర్కొని, వెంటనే టాయిలెట్లను తెరిచి మరమ్మతులు పూర్తి చేయాలని పాఠశాల మేనేజ్మెంట్ గ్రాంట్ ద్వారా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. త్రాగునీటి సౌకర్యం తగిన విధంగా లేని విషయం గమనించిన కలెక్టర్, పాఠశాలలో కొత్త బోర్ వేయడం కోసం తక్షణమే ప్రతిపాదనలు సమర్పించాలని విద్యాశాఖాధికారి, మిషన్ భగీరథ ఈఈకు ఆదేశించారు. విద్యార్థులకు నిరంతరంగా శుద్ధమైన త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇది పీఎం శ్రీ పాఠశాల కావడంతో, ఆటస్థల అభివృద్ధి నిధులను సక్రమంగా వినియోగించి, విద్యార్థుల క్రీడా ప్రతిభను పెంపొందించే దిశగా అన్ని ఆటలకు సంబంధించిన కోర్టులను ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక, మానసిక దృఢత్వం పెంపొందుతుందని, క్రమశిక్షణతో పాటు సమూహ భావన కూడా పెరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. పాఠశాల ప్రాంగణం బయట నిర్మాణంలో ఉన్న భవిత కేంద్రంను కూడా ఆయన పరిశీలించారు. భవనం చాలా లోతులో నిర్మించబడినందున వర్షపు నీరు నిలిచే ప్రమాదం ఉందని గమనించి, సరైన ఎత్తు పెంచి మిగతా నిర్మాణ పనులు కొనసాగించాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. భవిత కేంద్రాలు పాఠశాలలకు విలువైన వనరుల కేంద్రాలుగా మారాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని, కాబట్టి వాటి నిర్మాణం నాణ్యతతో కూడినదిగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. కలెక్టర్ ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో మాట్లాడి, విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలు, మరియు విద్యార్థుల ప్రతిభను పెంపొందించే పద్ధతులపై చర్చించారు. ప్రతి ఉపాధ్యాయుడు పాఠశాల స్థాయిలో మార్పు తీసుకురాగలడని, వారి కృషితోనే ప్రభుత్వ పాఠశాలలు మరింత ఆదర్శవంతమైనవిగా మారుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్.సతీష్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 2017లో వెళ్ళింది..2025లో వచ్చింది



2017 వ సంవత్సరం వర్షాకాలంలో తన అమ్మమ్మ ఇంటికి వెళ్లిన తల్లి ఎంతకీ రాకపోయేసరికి ఎంతో కుమిలిపోయామని అప్పటినుండి అమ్మకోసం వెతకని చోటు లేదని కరోన సమయంలో ఎక్కడైనా చనిపోయి ఉంటుందని చివరకు మే నెలలో కర్మ కాండలు చేశామని కన్నీరు మున్నీరయ్యారు.అలా వెళ్లిన తల్లి మహారాష్ట్రలోని నాగపూర్ లోని ఓ మానసిక ఆస్పత్రిలో ఉందని ఖమ్మంలోని అన్నం ఫౌండేషన్ ద్వారా ఎనిమిదేళ్ల తర్వాత తమ ఇంటికి వచ్చిందని కుటుంబ సభ్యులు తెలిపారు.అమ్మ కోసం కొడుకు, ఇద్దరు బిడ్డలు ఎంతగానో ఏడ్చేవాళ్ళమని..అమ్మ వచ్చింది కానీ ఆమె ఆరోగ్యం బాగా క్షీణించిందని సొంత ఇల్లు కూడా లేదని అక్క ఇంట్లో తల దాచుకుంటున్నామని ఎవరైనా సహాయం చేసి తమను ఆదుకోవాలని కొడుకు ,కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

అన్నం ఫౌండేషన్ ద్వారా అమ్మ వచ్చింది
సుమారు ఎనిమిదేళ్ళకు పైగా తన సొంత బిడ్డలకు.. ఊరికి దూరమైన ఏడూళ్ల బయ్యారం గ్రామానికి చెందిన జల్లారపు కోటమ్మ ఖమ్మంలోని అన్నం ఫౌండేషన్ శ్రీనివాసరావు ద్వారా నాలుగు రోజుల క్రితం ఇంటికి చేరుకుంది.నాగపూర్ లోని ఓ మానసిక వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఆమె హి%శీ%దీ భాషరాని కోటమ్మ ఒక్క ఖమ్మం తప్ప ఏమీ చెప్పలేక పోవడంతో ఇంటికి చేరుకోలేకపోయింది.ఖమ్మం అని చెప్పడంతో చివరకు అన్నం ఫౌండేషన్ వారికి సమాచారం అందించారు. అప్పటి నుండి ఆమె సమాచారాన్ని సేకరించి చివరకు ఏడూళ్ల బయ్యారం గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించి తన బిడ్డలకు సమాచారాన్ని అందించి నాగపూర్ వెళ్ళి తల్లిని బిడ్డల చెంతకు చేర్చారు.తమ తల్లి ఇంటికి వచ్చేలా చేసిన శ్రీనివాసరావును అభినందించారు.

# రిటైర్డ్ ఏడి ఈ వై ని సన్మానించిన పాల్వంచ కళాకారుల సంఘం

పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) – పాల్వంచ కేటీపీఎస్ రిటైర్డ్ ఏడీఈ వై వెంకటేశ్వరరావుకు ఆశా గీతాంజలి– 2025 అవార్డు రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా తీసుకున్న సందర్భంగా సోమవారం ఖాసీం పాల్వంచ మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు మరియు శ్రీ వెంకటేశ్వర కళానాట్యమండలి అధ్యక్షులు భాష, తెలంగాణ పాల్వంచ కళాకారుల సంఘం అధ్వర్యంలో స్థానిక పూర్ణ టీ స్టాల్ నందు వెంకటేష్ రావుకి శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్వంచ మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు ఖాసిం శ్రీ వెంకటేశ్వర కళానాట్యమండలి అధ్యక్షులు జునియర్ గద్దర్ భాష , రంగస్థల నంది అవార్డు గ్రహీత పాకాల పాటి రోశయ్య చౌదరి పూర్ణ నూర్ బాషా సంఘం అధ్యక్షుడు కమాల్ మోలా మెహబూబ్ శ్రీను బాషా హరి సాయి తేజ గోవర్ధన్ కేశ బోయిన శ్రీను రాఘవులు తదితరులు పాల్గొన్నారు.




## అధ్వానంగా పడమటి నర్సాపురం కాలనీ వీధులు



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)మండలంలోని పడమటి నర్సాపురం గ్రామపంచాయతీ పరిధిలోని కాలనీలో వీధులు అధ్వానంగా తయారైయ్యాయి. విధుల్లో నీరు నిలిచి బురదమయమై కాలనీ వాసులు,స్కూలుకు వెళ్లే విద్యార్థులు నడిచే పరిస్థితి లేకుండా ఉన్నాయి.మట్టి రోడ్డు కావడంతో కురుస్తున్న వర్షాలకు దీర్ఘకాలంగా నీరు నిలిచి ఉండడంతో దుర్గంధం వస్తున్నాయి.వర్షాలకు విధులపై నాచు ఏర్పడి కాలనీ వాసులు జారిపడిపోతున్నారు.కాలనీలో వీధి దీపాలు గత కొంతకాలంగా వెలగడం లేదని అక్కడి ప్రజలు వాపోరున్నారు.స్థానిక పంచాయతీ కార్యదర్శికి కాలనిలో నెలకొన్న సమస్యను పలుమార్లు విన్నవించినా స్పందన కరువైందని గ్రామస్తులు వాపోతున్నారు.తమ కాలనీలో ఏర్పడిన సమస్యపై దృష్టి సారించి పరిష్కరించాలని జిల్లా,మండల ఉన్నత అధికారులను పడమటి నర్సాపురం కాలనీ వాసులు వేడుకుంటున్నారు.

## టీడీపీ కార్యాలయాన్ని ప్రారంభించిన జిల్లా అధ్యక్షులు వాసి రెడ్డి రామనాథం



దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్) మండల కేంద్రంలోని నూతనంగా నిర్మించిన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎండి వలీ పాషా అధ్యక్షతన ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం, రాష్ట్ర తెలుగు రైతు అధ్యక్షులు కాపా కృష్ణ మోహన్ కలసి మంగళవారం ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలను కూటమి పార్టీలతో సమర్థవంతంగా ఎదుర్కొని అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు ఈ క్రమంలోనే తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకురావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బాధ్యులు కట్రం స్వామి దొర, కోపరేటివ్ సొసైటీ వైస్ చైర్మన్ కట్టం ఎర్రప్ప, సీనియర్ నాయకులు గడ్డిపాటి సత్యనారాయణ, పారుపల్లి భద్రం, భోగి సత్యం, షేక్ మౌలాలి, నాయుడు వీరస్వామి, నాయుడు సుబ్బారావు, అంకు వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు..



సూర్య
www.suryaa.com
బుధవారం 05, నవంబర్ 2025

# జిన్నింగ్ మిల్లులు యథావిధిగా కొనసాగించాలి

**బి రైతుల ప్రయోజనాల దృష్ట్యా బంద్‌లో ఎవరూ పాల్గొనరాదు**
**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)**
జిన్నింగ్ మిల్లులు యథావిధిగా కొనసాగించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లాలోని జిన్నింగ్ మిల్లుల యాజమాన్య ప్రతినిధులు, మార్కెటింగ్ శాఖ అధికారులు, సిసిఐ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 6వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా జిన్నింగ్ మిల్లుల అసోసియేషన్ పిలుపునిచ్చిన బంద్ నేపథ్యంలో, జిల్లాలో జిన్నింగ్ మిల్లులను బంద్ చేయరాదని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మిల్లులను యథాతథంగా కొనసాగించాలనే నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. జిల్లాలో ఎల్1, ఎల్2, ఎల్3 రకాల సమస్యలు లేకపోవడంతో, బంద్ అవసరం లేదని పేర్కొన్నారు. ఇప్పటికే జిల్లాలోని రైతులు వర్షాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున, పత్తి కొనుగోలు, ప్రాసెసింగ్ ప్రక్రియలో అంతరాయం కలగకుండా అన్ని మిల్లులు నిరాటంకంగా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులు పత్తి తేమ శాతం 12% మించకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మార్కెటింగ్ శాఖ అధికారులు తేమ శాతం పై రైతులకు అవగాహన కల్పించి, పత్తి నాణ్యతను కాపాడే విధంగా సూచనలు ఇవ్వాలని ఆయన ఆదేశించారు. అదేవిధంగా మార్కెట్ యార్డులలో పత్తి ఆరబెట్టడానికి తగిన సౌకర్యాలు కల్పించి, పత్తి తడివేయకుండా అన్ని అవసరమైన చర్యలు తీసుకోవాలని కూడా కలెక్టర్ సూచించారు. నాణ్యమైన పత్తిని తీసుకువచ్చి రైతులు మద్దతు ధర పొందాలని కలెక్టర్ సూచించారు. రైతులు సమయానికి పత్తిని మార్కెట్‌కు తీసుకురావడంతో పాటు, మిల్లులు నిరాటంకంగా కొనుగోలు చేయడం ద్వారా జిల్లా వ్యవసాయ ఉత్పత్తి వ్యవస్థ సజావుగా కొనసాగుతుందని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి, సిసిఐ బయ్యర్లు, జిల్లా మార్కెట్ కమిటీల కార్యదర్శులు, జిన్నింగ్ మిల్లుల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

**క్రీడా మైదానాన్ని పరిశీలించిన డిపిఓ అనూష**



**మణుగూరు ఆర్ సి/పినపాక,సూర్య(మేజర్ న్యూస్)**
రాష్ట్ర,జాతీయ స్థాయి అండర్- 17 కబడ్డీ పోటీలు ఈనెల 8, 9 మరియు 10వ తేదీలలో ఏడూళ్ల బయ్యారం జిల్లా పరిషత్ పాఠశాలలో జరుగుతున్న నేపథ్యంలో క్రీడలు జరిగే ప్రాంతాన్ని జిల్లా పంచాయతీ అధికారి అనూష ఆకస్మికంగా పర్యటించి పరిశీలించారు. డిఎల్పిఓ సుధీర్ కుమార్, తాసిల్దార్ గోపాలకృష్ణ, ఎంపీఓ వెంకటేశ్వరరావు, ఎంఈఓ నాగయ్యతో కలిసి పాఠశాల గ్రౌండ్ ను పరిశీలించారు.క్రీడాకారులకు ఏర్పాటు చేసిన వసతి గదులను పరిశీలించారు. 33 జిల్లాల నుండి క్రీడాకారులు ఈ క్రీడలకు హాజరవుతారని క్రీడాకారులకు వసతి, భోజనం ఇతర సౌకర్యాలకు లోటుపాట్లు లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులుగా మనపై ఉందన్నారు. అలాగే వాహన సౌకర్యం సైతం క్రీడాకారులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. క్రీడాకారులు 500 మందికి పైగా, వందమందికి పైగా కోచ్ లు, ఐదువేల మందికి పైగా వీక్షకులు వచ్చే అవకాశం ఉన్నందున ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. క్రీడాకారులు ప్రయాణం చేసేటప్పుడు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే ఇసుక లారీలు ట్రాక్టర్లు రెండు రోజులపాటు నిలిపివేయాలని తహశీల్దార్ గోపాలకృష్ణ కు తెలిపారు. క్రీడలు జరిగే మూడు రోజులు ఇసుక లారీలకు ప్రత్యామ్నాయ మార్గాలు చూడాలని తెలిపారు. అనంతరం సెయింట్ మేరీస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన క్రీడాకారుల వసతి గదులను పరిశీలించారు. పూర్తిస్థాయిలో గ్రీన్ మ్యాట్ పై క్రీడలు జరుగుతాయని తెలియజేశారు.మంచినీరు, టాయిలెట్ సౌకర్యాలు ఖచ్చితంగా క్రీడాకారులకు ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. అలాగే ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా చూడాలని ఎంపీఓ వెంకటేశ్వరరావును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ గుంటుపల్లి వేణు కుమార్, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు తిరుపతిరెడ్డి, పాఠశాల విద్యార్థులు, పాఠశాల పూర్వ విద్యార్థులు, గ్రామ సెక్రెటరీ జయపాల్ రెడ్డి, ఇతర సెక్రటరీలు, పాల్గొన్నారు.

# ఒత్తిడిని అధిగమించడంపై అవగాహన



మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)- జీవితంలో ఒత్తిడిని అధిగమించడం అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం జనరల్ మేనేజర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంవిటిసి వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ గారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతకాలంలో ప్రతి ఉద్యోగి అనేక రకాల ఒత్తిడులను ఎదుర్కొంటున్నాడని.. శారీరకంగా, మానసికంగా మరియు సామాజికంగా సమతుల్యత సాధించాలంటే సానుకూల ఆలోచన, ఆత్మవిశ్వాసం, మరియు సమయ నిర్వహణ చాలా అవసరమన్నారు. ప్రతి ఒక్కరూ తమ వృత్తిపరమైన బాధ్యతలను క్రమశిక్షణతో నిర్వహిస్తూ కుటుంబానికి సమయం కేటాయిస్తే ఒత్తిడి తగ్గుతుందన్నారు.కార్యక్రమంలో బాహ్య ఫ్యాకల్టీగా జవ్వాది వెంకటేశ్వర బాబు స్పెషలిస్ట్ ట్రైనర్,ఇంపాక్ట్ సంస్థ నుండి వచ్చి స్ట్రెస్ మేనేజ్ మెంట్ ఇన్ పర్సనల్ లైఫ్ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా శిక్షణ సెషన్ నిర్వహించారు. తన ప్రెజెంటేషన్‌లో ఆయన ఉద్యోగులు ఎదుర్కొనే దైనందిన సవాళ్లు, మానసిక ఒత్తిడి, పనిభారం, వ్యక్తిగత జీవితం మరియు వృత్తిపరమైన జీవితం మధ్య సమతుల్యత వంటి అంశాలను ప్రస్తావిస్తూ, వాటిని ఎదుర్కోవడానికి అనుసరించదగిన పద్ధతులు వివరించారు. అలాగే ఒత్తిడిని పూర్తిగా తొలగించడం సాధ్యం కాదు, కానీ దాన్ని నియంత్రించడం మన చేతిలో ఉందన్నారు. మానసిక ప్రశాంతత కోసం ధ్యానం, ప్రాణాయామం, వ్యాయామం, సమయపాలన, మరియు సానుకూల ఆలోచనా విధానం వంటి అంశాలను ప్రాక్టికల్ ఉదాహరణలతో వివరించారు. ప్రెజెంటేషన్‌లోని ప్రతి స్లైడ్ ఉద్యోగుల దైనందిన జీవితానికి సంబంధించి ఉండడంతో, పాల్గొన్న వారందరూ ఎంతో ఆసక్తిగా గమనించారు. జనరల్ మేనేజర్ ట్రైనర్ జవ్వాది వెంకటేశ్వర బాబు, నిర్వాహకులను అభినందించారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు సిబ్బందిలో ఉత్సాహం, ఉత్పాదకత మరియు మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని తెలిపారు. తదనంతరం ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం బి. శ్రీనివాస చారి, ప్రాజెక్ట్ అధికారి పికేఓసి వీరభద్ర రావు , ఏరియా రక్షణ అధికారి డి. వెంకట రామారావు , ఏజిఎం(ఐఈడి) సిహెచ్. రాంబాబు, డివై. సిఎంఓ జ్యోతిర్మై , డిజిఎం(పర్సనల్) ఎస్ రమేశ్ , ఏజెంట్ కొండాపురం వేణు మాధవ్, డిజిఎం(స్టోర్స్) రామకృష్ణ , ఎంవిటిసి మేనేజర్ నాగేశ్వర రావు, క్వాలిటీ హెచ్ఓడి నాగ రమేశ్ , డిజిఎం(కేసిహెచ్‌పి) గౌడే , విభాగాధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

## బాలల సదనాన్ని పరిశీలించిన మెజిస్ట్రేట్ సూరి రెడ్డి



మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్) - మున్సిపాలిటీ పరిధిలోని శివలింగాపురం బాలల సదనాన్ని మణుగూరు ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కంబపు సూరి రెడ్డి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా సదన పరిసరాలను పరిశీలించిన ఆయన చిన్నారులతో ఆప్యాయంగా ముచ్చటించారు. సదనంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సౌకర్యాల లభ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలు ఆనందంగా, సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని సూచించారు. ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ కౌన్సిల్ అంకం సర్వేశ్వరరావు, మణుగూరు బార్ అసోసియేషన్ న్యాయవాదులు రవికుమార్, విజయరావు, పద్మావతి, పోషం భాస్కర్, రమేష్ పాల్గొన్నారు.

## రెచ్చగొట్టే పోస్టులు పెడితే చట్ట పరమైన చర్యలు తప్పవు

**-డిఎస్పీ రవీందర్ రెడ్డి**



మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)- గత రెండు రోజుల క్రితం మణుగూరులో పార్టీ ఆఫీసు విషయమై రెండు పార్టీల మధ్య జరిగిన గొడవ విషయమై కొంతమంది వ్యక్తులు, పార్టీ నాయకులు కార్యకర్తలు సోషల్ మీడియాలో వివిధ రకాలుగా రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని మంగళవారం నుండి ఎవరైనా సోషల్ మీడియాలో వీడియోల రూపంలో గానీ పోస్టుల రూపంలో గానీ రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు.

## ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటా

**-గాయపడిన శ్రీనివాసును పరామర్శించిన రేగా**



మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)- ఆదివారం మణుగూరు తెలంగాణ భవన్ దాడి ఘటనలో గాయపడిన బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్త ఆవుల శ్రీనివాస్ ను మంగళవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, పినపాక నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు పరామర్శించారు. గాయాల వివరాలు తెలుసుకుని, తగిన వైద్యం అందేలా అధికారులకు సూచించారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు తాను అండగా ఉంటానని రేగా కాంతారావు గారు భరోసా ఇచ్చారు.కాంగ్రెస్ గూండాలు ప్రజాస్వామ్య విలువలను తాకట్టు పెట్టి పార్టీ ఆఫీసులపై దాడులు చేయడం తగదన్నారు. బి ఆర్ ఎస్ కార్యకర్తల ధైర్యసాహసాలే మా బలం అని పేర్కొన్నారు. పరామర్శ కార్యక్రమంలో మణుగూరు మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలలో
# భద్రాద్రి జిల్లా విద్యార్ధుల పతాకాల పంట

**-క్రీడాకారులు జాతీయ స్థాయిలో కుడా రాణించాలి - ఎమ్మెల్యే, కలెక్టర్**
**-అభినందించిన పలువురు ప్రముఖులు**




చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)మహబుబాబాద్ జిల్లా దోర్నకల్ నందు ఈ నెల 2 నవంబర్ నుండి 4 నవంబర్ వరకు జరిగిన 69 వ రాష్ట్ర స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడ పోటీలలో భద్రాద్రి జిల్లా కు చెందిన విద్యార్థులు వెయిట్ లిఫ్టింగ్ అండర్ 17 బాలుర విభాగం లో ఇద్దరికీ బంగారు పతకం, ఒక వెండి, ఒక కాంస్య పతకం సాధించడం జరిగింది.ఇందులో ఒకరు కొమ్ముగూడెం జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ విద్యార్థి కాగా మిగితా ముగ్గురు దుమ్ముగూడెం మండలంకి చెందిన విద్యార్థులు.కె ధనుష్ ( బంగారు),.బి. నౌశిక్(బంగారు), .పి.అశ్రీత్ దివాకర్(వెండి ),.ఎం. యశ్వంత్(కాస్యం)ఈ నలుగురిలో ఇద్దరు జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక అవ్వడం పట్ల కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు, కలెక్టర్ జితేష్ వి పాటిల్,ఎస్ జీ ఎఫ్ సెక్రటరీ వాసిరెడ్డి నరేష్,డీ వై ఎస్ ఓ పరందామారెడ్డి, కోచ్, కం పీడీ పి చైతన్య, టీం మేనేజర్ విజయ్ కుమార్, కొమ్ముగూడెం పీడీ రాము అభినందనలు తెలిపారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 16 మందికి జైలు శిక్ష విధించిన జడ్జి భవాని..



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) మద్యం సేవించి వాహనాలు నడిపి పోలీసుల తనిఖీలలో కట్టుబడిన 16 మంది వ్యక్తులకు దమ్మపేట జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ భవాని మంగళవారం ఒక్కొక్కరికి నాలుగు రోజులు జైలు శిక్ష, వెయ్యి రూపాయలు జరిమానా విధించినట్లు స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి మంగళవారం తెలిపారు. ఈ క్రమంలోనే మద్యం సేవించి వాహనాలు నడిపిన ఎంతటి వారికైనా శిక్షలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ దిశలోనే మద్య మత్తులో వాహనాలు నడపరాదని వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు.

# కోరడా విసిరిన పోలీస్ శాఖ

**-అక్రమంగా మట్టి తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత**

**అశ్వారావుపేట టౌన్ సూర్య (మేజర్ న్యూస్ )**

అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని ఎటువంటి అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను అశ్వారావుపేట పోలీసులు పట్టుకున్నారు. కేసప్పగూడెం నుంచి అశ్వారావుపేట ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ మట్టిని తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని వాటిని సీజ్ చేసారు. ట్రాక్టరాలను పట్టుకొని వాటిని వెంటనే తహసీల్దార్ ఆఫీసుకు తరలించారు. ఎస్ హెచ్ ఓ యయాతి రాజు మాట్లాడుతూ ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ తొలకాలు నిర్వహిస్తే ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు.



## కిరాణా షాపుల్లో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)- మండల కేంద్రంలోని కిరాణా షాపుల్లో , బేకరీలో జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు మంగళవారం తనిఖీ చేశారు. కిరాణా షాపుల్లో కాలం చెల్లిన శీతల పానీయాలు, తిను బండారాలు విక్రయిస్తున్నారని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి శరత్, ఎనాలసిస్ ఆఫీసర్ రతన్ మండల కేంద్రంలోని కిరాణా షాపుల్లో బేకరీలో తనిఖీలు చేసి అసంతృప్తిని వ్యక్తపరిచారు.నిబంధనలు అతి క్రమించడంతో వారికి నోటీసులు అందజేశారు. ఇప్పటికైనా వ్యాపారులు కాలం చెల్లిన, నాణ్యతలేని వస్తువులను విక్రయించరాదని సూచించారు. తాము 15 రోజుల్లో మళ్లీ తనిఖీ చేస్తామని, ఇదే పరిస్థితి కనిపిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో గుండాల తహసీల్దార్ ఖాసీం, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ద

## నవీన్ యాదవ్ తో కలసి ప్రచారంలో పాల్గొన్న హరీష్,నరసింహారావు

-కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఓటర్లకు మనవి



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)- జూలూరుపాడు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంచర్ల హరీష్ కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణా ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు మంగళవారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తో కలసి ప్రచారంలో పాల్గొన్నారు.ప్రచారంలో భాగంగా నవీన్ యాదవ్ రహమత్ నగర్ లోని 156,160 వార్డుల్లో పర్యటించి ఇంటింటి ప్రచారం చేసారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాటి నుండి ప్రవేశపెట్టిన పధకాలు,అమలు చేసిన కార్యక్రమాలను ప్రజలకు తెలిపారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని వివరించారు.ప్రజలు నవీన్ యాదవ్ ను ఆశీర్వదించి,కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని జూలూరుపాడు మండల కాంగ్రెస్ నాయకులు నరసింహారావు,హరీష్ కోరారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు



మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)- లయన్స్ ఇంటర్నేషనల్ క్లబ్ వారి ఆదేశానుసారం విజన్ ఫర్ కిడ్స్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు విజన్ వారి ఆధ్వర్యంలో బాల వెలుగు పాఠశాలలోని దాదాపు 60 మంది విద్యార్థినీ విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి సమస్యను గుర్తించి ఇద్దరు విద్యార్థులకు మాత్రమే కళ్ళజోళ్ళు అవసరం ఉందని వారికి కళ్ళజోళ్ళు తెప్పిచ్చి ఇస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ముత్తంశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ ప్రోగ్రామ్స్ వలన అనేక మంది పేదద విద్యార్థులకు మంచి జరుగుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు విజన్ ప్రెసిడెంట్ బి సురేష్, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు



మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ నీవ్స్)- మణుగూరులోని రాయిగూడెం, సాంబాయిగూడెం మరియు పాత మణుగూరు గ్రామాలలో పశువులలో గాలికుంటు వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో మొత్తం 334 పశువులకు టీకాలు వేయడం జరిగిందని మండల పశువైద్య అధికారి డా. సరస్వతి తెలిపారు.ఈ కార్యక్రమానికి జిల్లా పశుసంవర్ధక మరియు పశువైద్య అధికారి డా. వెంకటేశ్వర్లు వచ్చి పరిశీలించి కార్యక్రమం అమలును పరిశీలించారు. టీకాల కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించి, రైతులు పశువులను వ్యాధుల నుండి రక్షించడానికి నిరంతర టీకాలు వేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్. ప్రతాప్, బి. వెంకటేశ్వర్లు , ఎస్. సత్యనారాయణ, పి. వీరభద్రం తదితర సిబ్బంది స్థానిక రైతులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ గెలుపు కొరకు విస్తృత ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కొరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు దొండపాటి శ్రీనివాసరావు,ఓబీసీ మండల అధ్యక్షులు గోపు రామకృష్ణ( ఆర్కె)నాయుడు,విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సూచనల మేరకు జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని మధురానగర్ లో ప్రచారం చేయడం జరిగిందని తెలిపారు.స్థానిక ఓటర్లను కలిసి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ హస్తం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని విన్నవించారు.ఈ కార్యక్రమంలో జూలూరుపాడు మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు లచ్చు నాయక్, గుగులోత్ రాంబాబు, వంకడొత్ కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ప్రచార యోధుడిగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

## –అశ్వారావుపేట నుండి భారీగా కదిలిన ప్రజానీకం

**అశ్వారావుపేట టౌన్ సూర్య (మేజర్ న్యూస్ )** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక రాజకీయ వాతావరణాన్ని ఉత్కంఠభరితం చేస్తూ ప్రచారం ఉధృతంగా కొనసాగుతోంది. ఈ క్రమంలో అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తన పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుకోసం ప్రత్యేక చురుకుతనాన్ని ప్రదర్శిస్తున్నారు. అహర్నిశలు శ్రమిస్తూ ప్రతి డివిజన్‌లో పాదయాత్రలు, గడపగడప ప్రచారాలతో ప్రజల్లో పార్టీ బలాన్ని పెంచుతున్నారు. ఆదినారాయణ మాట్లాడుతూ నవీన్ యాదవ్ యువతకు ప్రాధాన్యతనిచ్చే, పరిసరాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేసే నాయకుడని అన్నారు. ప్రజల విశ్వాసాన్ని గెలుచుకునేందుకు బూత్ స్థాయి ప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తూ వ్యూహాత్మకంగా ప్రచారాన్ని ముందుకు తీసుకెళు _న్నారు. ఈ సారి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ పార్టీ విజయం ఖాయం అవుతుందని నమ్మకంగా చెబుతున్నారు. జూబ్లీహిల్స్ ప్రాంతం అంతా ఇప్పుడు నవీన్ యాదవ్ పేరుతో మార్మోగుతూ ఎన్నికల హోరును మరింత వేడెక్కిస్తోంది. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోరు ఎప్పటికన్నా ఉత్కంఠభరితం అవుతున్నది. ఈ ఎన్నికల్లో అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం అహర్నిశలు శ్రమిస్తుండగా, వారి ప్రచారం దూసుకుపోతుందని స్థానిక రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. జారే ఆదినారాయణ స్థానిక ప్రజలకు సన్నిహితంగా మెలుగుతూ ప్రతీ ప్రాంతంలో పాదయాత్రలు చేయడం, గడప గడప ప్రచార కార్యక్రమాలు చేపడుతూ జనాదరణ పెంచుతున్నారు. నవీన్ యాదవ్ అభ్యర్థిత్వం స్థానిక యువతకు అవకాశాలు కల్పించడంలో మైలురాయిగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజలు ఈ ఎన్నిక రాజకీయాలను ఆసక్తిగా చూస్తుండగా, నమ్మకంతో నవీన్ యాదవ్ జాతికి, ప్రాంతానికి కొత్త సంకేతాల బ్రహ్మాండమైన ఆశ వెలుగులుగా ఎదుగుతారని అనుకుంటున్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు జారే ఆదినారాయణ కృషి ఎనలేనిది కొనియాడారు. ఈ ఎన్నికల్లో విజయం సాధించగలమనే విశ్వాసంతో ఉన్నారు.

# దుమ్ముగూడెం మండలం లో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే పోదేం వీరయ్య



భద్రాచలం ఆర్ సి/ దుమ్ముగూడెం. సూర్య (మేజర్ న్యూస్ ):– దుమ్ముగూడెం మండలంలో గిరిజన మారుమూల గ్రామాలలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర అట వి అభివృద్ధి శాఖ చైర్మన్ పోదేం వీరయ్య పర్యటించారు. ఈ నేపథ్యంలో గిరిజన ప్రజలతో సమావేశమై ముఖాముఖి వారి జీవన పరిస్థితులు, ప్రభుత్వ పథకాల అమలు, సమస్యలు అవసరాలపై సమగ్రంగా అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో దుమ్ముగూడెం మండలం పైడిగూడెం గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు ఇల్లు కాలి నీడ కోల్పోయిన కణితి సమ్మయ్యకు, పివి చారిటబుల్ ట్రస్ట్ విజయవాడ వారు అందించిన రూ. 5,000/– ఆర్థిక సాయాన్ని పొదెం వీరయ్య చేతుల మీదుగా బాధిత కుటుంబా నికి అందజేశారు. అక్కడి నుండి బయలుదేరిన వీరయ్య మానుగట్ట గ్రామాన్ని సందర్శించి అక్కడ గిరిజన కుటుంబాలతో భోజనం చేసి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తమ గ్రామానికి దశాబ్దాలుగా రోడ్డు కనెక్టివిటీ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వీరయ్యకు తెలిపారు..వెంటనే స్పందించిన పొదెం వీరయ్య , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటి ల్ కు పలు సమస్యలతో కూడిన లిఖితపూర్వక వినతిపత్రం అందజేస్తూ మానుగట్ట గ్రామానికి రోడ్డు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. అలాగే ఏవైనా అటవీ సంబంధిత అడ్డంకులు ఎదురైతే వాటిని తన దృష్టికి తక్షణమే తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షులు వీరమాచనేని వినీల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నటరాజ స్వామి తెల్లం హరికృష్ణ,ప్రవీణ్, కంగళ వెంకటేష్, కట్టం కృష్ణ, మట్టా నరసింహారావు, సొందె తిరుపతిరావు, కుర్సం మారయ్య, వర్స ప్రసాద్, వాసం రాంకుమార్, సయ్యాద్ హస్మతుల్లా, వాసిరెడ్డి సాంబశివరావు, కొల్లపూడి అమృత వరుణ్, మణికంఠ, మరియు స్థానిక నాయకులు, గిరిజన పెద్దలు, యువత, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇల్లందులో పర్యటించిన జి.యం ఎడ్యుకేషన్



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)– ఇల్లందు ఏరియా లోని సింగరేణి స్కూల్ ని జి.యం ఎడ్యుకేషన్ వెంకట చారి మంగళవారం సందర్శించారు. మొదట ఇల్లందు ఏరియా జి.యం కృష్ణయ్య ను కలవగా ఉన్నతాధికారులు ఆయనను శాలవతో ఘనంగా సన్మానించారు. అనంతరం సింగరేణి స్కూల్ ని సందర్శించి ఉపాధ్యాయులతో మాట్లాడి పిల్లల చదువు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జి.యం వెంకట చారి మాట్లాడుతూ 2025 –26 విద్యా సంవత్సరంలో పాఠశాల మొదటి రోజు నుండే పిల్లవానికి ఇంటిగ్రేటెడ్ కోచింగ్ ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో ఒలింపియాడ్, గేమ్స్, ఎన్సిసి, స్కౌట్స్ అండ్ గైడ్స్, కల్చరల్ వంటి అన్నిటిలో పిల్లలకు హోలిస్టిక్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. గత సంవత్సరం గమనించినట్లయితే ఎస్ఎస్సి రిజల్ట్స్ లో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా మా విద్యార్థులు మంచి మార్కులు సాధించారని, మీరు కూడా మంచిగా చదివి స్కూల్ కి మా సింగరేణికి మంచి పేరు తెలవని అన్నారు. ఈ కార్యక్రమం లో యస్వోటు జియం రామస్వామి, ఏజీఎం (ఐఈడీ) గిరిధర్ రావు, ప్రభాకర్ డిజిఎం (పర్సనల్) అజ్మీర తుకారాం, డీజియం (ఫైనాన్సు) మధుబాబు పర్చర్సే అధికారి దిలీప్ కుమార్, ఎన్విరాల్ మెంట్ అధికారి యాన్.సతీష్, ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# దట్టమైన అటవీ ప్రాంతంలో పర్యటించిన ట్రైనింగ్ కలెక్టర్



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్ ) – మండల పరిధిలోని రేగళ్ల రేంజ్ అటవీ పరిధిలో అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైని) సౌరబ్ శర్మ మంగళవారం దట్టమైన అటవీ ప్రాంతంలో రేగళ్ల రేంజర్ జస్వంత్ ప్రసాద్, ఫారెస్ట్ సిబ్బందితో కలిసి ఆకస్మికంగా కలెక్టర్ విస్తృతంగా ట్రెక్కింగ్ చేసి స్థానిక జీవవైవిధ్యం,సంరక్షణ చర్యలు సున్నితమైన పర్యావరణ వ్యవస్థల నిర్వహణను అధ్యయనం చేసి అటాచ్మెంట్ కార్యక్రమాన్ని విజయవంతం చేసి అక్రమణ నివారణ వ్యూహాలు అటవీ సరిహద్దులను రక్షించడం కార్యకలాపాలను అరికట్టి పచ్చదనం మొక్కల పెంపకాన్ని పరిశీలించి నాటిన మొక్కల నిల్వ శాతాన్ని అంచనా వేశారు. వన్యప్రాణి నిర్వహణపై మనుసై వన్యప్రాణి ఘర్షణ నివారణ నివాస ప్రాంతాల సంరక్షణ చర్యలపై ఫారెస్ట్ సిబ్బందితో చర్చించారు. గ్రామీణ పరిపాలనలో సమగ్ర దృష్టి కోణాన్ని ప్రతిబింబించే విధంగా అసిస్టెంట్ కలెక్టర్ మర్కోడు గ్రామంలో కీలక మౌలిక సదుపాయాలపై విస్తృత పరిశీలనలు నిర్వహించారు. తదనంతరం మొదటగా స్థానిక అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి సప్లిమెంటరీ గర్భిణీ స్త్రీల పోషకాహారం, ప్రాథమిక బాల్య విద్య నాణ్యతను అంచనా వేశారు. మర్కోడు ప్రాథమిక,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబులాల్ తో మాట్లాడుతూ.. పాఠశాలలోని మౌలిక సదుపాయాలు విద్యార్థులకు అందుబాటులో ఉండేలా వసతులు కల్పించాలని కోరారు. మధ్యాహ్న భోజన పథకం



అమలుపై అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజర్ రెగ్యులర్ గా 100 శాతం ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సిబ్బంది, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అగ్గి రామకృష్ణ, ఉపాధ్యాయులు చందరావు, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల మాటలు హాస్యాస్పదం

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్).**



బిఆర్ఎస్ మండల నాయకులు మాట్లాడే మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దార అశోక్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సహాయ సహకారాలతో కాంగ్రెస్ పార్టీ జెండాపై గెలిచి తర్వాత వారి స్వలాభం కోసం గులాబీ కండువా కప్పుకుని తల్లి పాలు తాగి రొమ్ము మీద తన్నిన మాదిరి తమ నాయకుడు గతం నుండి ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని కబ్జా చేసి బిఆర్ ఎస్ భవన్ గా మార్చుకున్నాడని ఆరోపించారు. ఏ అధికారం లేని నాడు కూడా మా పార్టీ కార్యాలయం మాకు కావాలని పోరాడిన ఘనత మా కాంగ్రెస్ పార్టీ శ్రేణులకే సొంతం, అధికారం ఉన్నా లేకున్నా ఆ భవనం కాంగ్రెస్ పార్టీ కి మాత్రమే సొంతం, అయిదేండ్లుగా మా భవనాన్ని మాకు లేకుండా చేసి మా ఓపిక ను పరీక్షించిన మీకు మా కాంగ్రెస్ పార్టీ శ్రేణులం అంతా కలిసి బుద్ధి చెప్పే కార్యక్రమం నిర్వహించామని అన్నారు. మీకు నిజంగా చిత్త శుద్ధి ఉంటే వారి కార్యాలయాన్ని నాడు కబ్జా చేసుండకపోతే నేడు ఈ పరిస్థితి మనకు రాకుండేది గా అని మీ నాయకుడ్ని ప్రశ్నించండి అని సూచించారు. మొదట ఆజ్యం పోసిందే మీ నాయకుడు కదా అని అన్నారు. ఎలాంటి కేసులకు భయపడేది లేదని మా భవనాన్ని మేము స్వాదీన పర్చుకోవడం కూడా నేరమేనా అని అన్నారు.

# కాలేజీకి వెళ్లమన్నందుకు మనస్థాపంతో యువకుడు మృతి



గుండాల, సూర్య (మేజర్ న్యూస్) కాలేజీకి వెళ్లి చదువుకోమని తల్లిదండ్రులు మందలించడంతో మనస్థాపానికి గురై పురుగు మందు తాగి ఓ విద్యార్థి మృతి చెందిన సంఘటన మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్సై సైదా రహూఫ్ తెలిపిన వివరాల ప్రకారం చీమలగూడెం గ్రామానికి చెందిన ఈసం ప్రకాష్ (16) గుండాల గిరిజన గురుకుల కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. కాగా దసరా సెలవులకు ఇంటికి వచ్చి వెళ్లడం లేదు. దీంతో తల్లిదండ్రులు పలుమార్లు కాలేజీ పోవాలని మందలించారు. దీంతో మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో సోమవారం పురుగుమందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు గుండాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం వరంగల్ తరలించగా పరిస్థితి విషమించి మంగళవారం తెల్లవారుజామున మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) పాల్వంచ పట్టణంలోని కేటీపీఎస్ సి కాలనీ గేటు వద్ద ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో కార్తీకమాసం సందర్భంగా మంగళవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు భార్గవ ఆచార్యులు మాట్లాడుతూ భక్తులు తెల్లవారుజాము నుంచి ఆలయం వద్ద కార్తిక దీపాలు వెలిగించారని అన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి వివిధ పూలమాలతో అలంకరించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ పూజా కార్యక్రమంలో అర్చకులు భార్గవ్ చార్యులు, వినయ్ చార్యులు. కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగం పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించండి

**-మొంథా తుఫాన్ తొ పంట నష్టపొయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి**
**-న్యూడెమోక్రసీ,ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా**




జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) - మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ,అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్)ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలని,మొంథా తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ 25 వేలు ఇవ్వాలని డిమాండ్ చేసారు.అనంతరం తహశీల్దార్ టి శ్రీనివాస్ కు వినతిపత్రం అందచేసారు.పంట నష్టపోయిన రైతుల సమస్యను జిల్లా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళతానని తహశీల్దార్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జూలూరుపాడు మండల కార్యదర్శి వల్లోజి రమేష్,ఏఐకేఎంఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు తెల్ల వెంకటేశ్వర్లు, భత్తుల గోపి,ఎల్ నరేష్,కల్తి నరసింహారావు, సీతయ్య, కూరాకుల నరసింహారావు, సురేష్, సాగర్, జీవన్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# అమర వీరుల ఆశయాల సాధనలో పోరాడుదాం

**-న్యూడెమోక్రోరసీ**
**-రోళ్లగడ్డ లింగన్న స్థూపం దగ్గర జెండా ఆవిష్కరణ**



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)- సమాజంలో జరుగుతున్న దోపిడీని వ్యతిరేకిస్తూ పోరాడి అమరులైన వీరుల ఆశయాల సాధనలో పోరాడాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కోరం సీతారాములు,ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం జాతీయ కన్వీనర్ గుండాల మాజీ ఎంపీపీ ముక్తి సత్య%శీ% లు పిలుపునిచ్చారు.బీనవంబర్ 1 నుండి 9 వరకు న్యూ డెమోక్రసీ ఇచ్చిన రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం గుండాల మండలం రోళ్లగడ్డ ప్రతిఘటన పోరాట యోధుడు లింగన్న స్థూపం వద్ద సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి ఆర్ఎం నరేష్ జండా ఆవిష్కరణ చేయగా అనంతరం జరిగిన సంతాప సభకు మండల నాయకులు గడ్డం లాలయ్య అధ్యక్ష వహించగా గుండాల మాజీ ఎంపీపీ ముక్తి సత్యం జిల్లా నాయకులు కోరం సీతారాములు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం ఎంతోమంది అమరవీరులు తమ అమూల్యమైన ప్రాణాలని ఈ విప్లవద్యమంలో పేద ప్రజల కోసం అర్పించారని వారన్నారు. కేంద్ర ప్రభుత్వం నేడు అడవుల్లో ఉన్న కన్జ సంపాదనని దోచుకోవడం కోసం అడవికే మూలవాసులైన ఆదివాసులని బయటికి గెంటి వేయడం కోసం నూతన అటవి సంరక్షణ నియమాలు తీసుకొస్తుందని ఆ క్రమంలోనే అడుగులలో ఆదివాసులని నక్సలైట్లుగా ముద్ర వేసి ఎన్కౌంటర్లు చేస్తున్నారని వారన్నారు. 79 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ఇంకా 90 కోట్ల మంది రేషన్ బియ్యం తింటున్నారంటే ఈ దేశ అభివృద్ధి ఎంత చెందిందో అర్థం చేసుకోవాలని వారు అన్నారు. మన ఓటుతో గెలిచిన పాలకులు కార్పొరేట్ శక్తులకు జేబు సంస్థగా మారి మన రాజ్యాంగాన్ని చట్టాలను రద్దుచేసి కార్పొరేట్ శక్తులకు అనుసంధానమైన కొత్త చట్టాలను చేస్తున్నారని వారు అన్నారు ఇవన్నీ ప్రశ్నించినందుకే అనేకమందిని ఉపా కేసులు టాడా కేసులు రాజా ద్రోహం అర్బన్ నక్సలైట్లని నిర్బంధిస్తుందని వారు అన్నారు ఈ దేశంలో పేదరిక ఉన్నంతకాలం దోపిడీ చేసే వ్యవస్థ ఉన్నంతకాలం పోరాటాలు ఉంటాయని ఆ పోరాటాల వెలుగులో అమరవీరుల స్ఫూర్తితో పోరాడాలని పోరాడుతామని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో డివిజన్ మండల నాయకులు యాసారపు వెంకన్న, పెంటన్న, మంగన్న, లక్ష్మీనారాయణ ,పొట్టన్న, భూక్య వెంకన్న, ఎల్లన్న, నాగేశ్వరరావు, నరసన్న, తాటి రమేష్, కల్తి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంధాలయాల అభివృద్ధికి కృషి చేయండి



**కలెక్టర్ ని కలిసిన చైర్మన్ వీరబాబు, కార్యదర్శి కరుణకుమారి**

కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)- జిల్లా కేంద్ర గ్రంధాలయ అభివృద్ధితో పాటు జిల్లాలో ఉన్న పలు గ్రంధాలయా అభివృద్ధికి కృషి చేయాలని కోరుతూ గ్రంథాలయ చైర్మన్ వీరబాబు మంగళవారం కలెక్టర్ ని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ జిల్లా గ్రంధాలయంలో అనేక మౌళిక సదుపాయాల అవసరం ఉందని, అదే విధంగా జిల్లాలో ఉన్న పలు గ్రంథాలయాల అభివృద్ధికి స్థల సేకరణ అవసరం ఉందన్నారు. గ్రంథాలయాలను అభివృద్ధి పర్చడం ద్వారా అనేక మంది పోటీ పరీక్షలకు సిద్ధపడే వారికి, పాఠకులకు ఉపయోగ కరంగా ఉంటుందని ఆ వినతి పత్రంలో కోరారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారని, గ్రంథాలయాల మౌలిక సదుపాయాల కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. కలెక్టర్ను కలిసి వారిలో అఫీస్ ఇంచార్జ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మేకలను దొంగలించిన వ్యక్తి అరెస్ట్...




అశ్వారావుపేట టౌన్ సూర్య (మేజర్ న్యూస్ )-అశ్వరావుపేట మున్సిపాలిటీ పరిధిలో ఎస్ఐ టీ. యయాతిరాజు తన సిబ్బందితో ఉట్లపల్లి మెయిన్ రోడ్డుపై వాహన తనకి చేయుచుండగా, ఒక వ్యక్తి హీరో గ్లామర్ బైక్ పై ఒక మేకను తీసుకొస్తూ పోలీసు వారిని చూసి ఆందోళన చెందుతూ పారిపోయే ప్రయత్నం చేయగా, అనుమానం వచ్చి అటు వ్యక్తిని ఆపి విచారిం చారు. అతని పేరు సున్నం నాగేంద్రబాబు, ఉసిర్లగూడెం గ్రామం, పేట మండలం అని చెప్పి గత రెండు నెలల నుండి తనతో పాటు మరికొంతమందితో కలిసి అశ్వరావుపేట పరిసర ప్రాంతాలలో మేకల దొంగతనం చేశానని ఒప్పుకొని, అట్టి మేకపోతు పాపిడి గూడెం గ్రామంలోని ఒక ఇంటి దొడ్డిలో నుండి దొంగలించారని నేరం ఒప్పు కున్నాడు.ఈ విధంగా 15 మేకలను దొంగలించారని అట్టి వాటిని , మటన్ షాపు వ్యాపారులకు తక్కువ ధరలకు అమ్ముకొని వచ్చిన డబ్బులను జల్సాలకు వాడుకుంటానని చెప్పాడు. పోలీసు వారు పంచనామ నిర్వహించి అతనిని అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించారు. కాగా మిగతా నేరస్తులు పరారీలో ఉండగా, వారికోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## ద్విచక్ర వాహన దొంగ అరెస్ట్

**నిందితుడి పై ఇప్పటికే ఆరు కేసులు**




**అశ్వారావుపేట టౌన్ సూర్య (మేజర్ న్యూస్ )**

ద్విచక్ర వాహనాన్ని దొంగిలించిన కేసులో అశ్వారావుపేట పోలీసులు ఒక వ్యక్తిని అరెస్ట్ చేశారు. ఎస్ హెచ్ ఓ యయాతి రాజు కథనం ప్రకారం ..ఇటీవల అశ్వరావుపేట మండలం అనంతారం గ్రామంలో మధ్యాహ్నం సమయంలో ఇంటి బయట పార్కు చేసిన ఒక మోటార్ సైకిల్ దొంగతనం జరిగిన విషయం విధితమే. అశ్వరావుపేట పోలీసులు దీనిపై కేసు నమోదు చేసి, విచారణ చేపట్టి ఈరోజు ఉదయం సమయంలో ఎస్సై అఖిల నేతృత్వంలో సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా అట్టి బైక్ ను దొంగతనం చేసిన నేరస్తుని పట్టుకొని విచారించి, అరెస్టు చేసి తదుపరి రిమాండ్ నిమిత్తం కోర్టు నందు హాజరు పరిచారు. నేరస్థుడి వివరాలు రేపన నాగు,వడ్డెర బజార్ అశ్వరావుపేట గా ఆయన తెలిపారు.

## క్రీడా ఏర్పాట్లు పరిశీలించిన డిఎస్పీ



మణుగూరు ఆర్ సి /పినపాక,సూర్య(మేజర్ న్యూస్)- రాష్ట్ర స్థాయి అండర్-17 బాల,బాలికల కబడ్డీ పోటీల ఏర్పాట్లను మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి మంగళవారం పరిశీలించారు.ఏజెన్సీ ప్రాంతమైన ఏడూళ్ల బయ్యారం గ్రామంలో జరిగే పోటీల సమయంలో ట్రాఫిక్ నియంత్రణ, క్రీడాకారుల బస,భద్రతా చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఏర్పాట్ల పరిశీలనలో సి ఐ వెంకటేశ్వరరావు సిబ్బంది ఉన్నారు.

# స్వయం ఉపాధి దిశగా అడుగులు






పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) - ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాల పాల్వంచలో సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్,హైదరాబాద్ ,ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ సెల్ మరియు కెరీర్ గైడెన్స్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో "ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అవేర్‌నెస్ ప్రోగ్రాం"విజయవంతంగా నిర్వహించబడింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాస్టర్ ట్రైనర్ కస్తూరి, బిజినెస్ కోచ్ డాక్టర్ షఫీ ఉద్దీన్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి పద్మ మాట్లాడుతూ%ౕ%ఇలాంటి అవేర్‌నెస్ ప్రోగ్రామ్‌లు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచి, స్టార్టప్‌ల వైపు దారితీస్తాయి," అన్నారు. రిసోర్స్ పర్సన్ కస్తూరి మాట్లాడుతూ "ప్రస్తుత యుగంలో యువత తమ సొంత ఆలోచనలతో కొత్త వ్యాపారాలు ప్రారంభించగల సామర్థ్యం కలిగి ఉంది. సాంకేతిక విద్యతో పాటు ఎంటర్‌ప్రెన్యూర్ మైండ్‌సెట్ కూడా అవసరం," అని పేర్కొన్నారు.డాక్టర్ షఫీ ఉద్దీన్ మాట్లాడుతూ .."ఇన్నోవేషన్, బిజినెస్ ప్లానింగ్, ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ వంటి అంశాలపై అవగాహన పెంచుకోవడం ప్రతి విద్యార్థికి అవసరం. ఇలాంటి కార్యక్రమాలు యువతలో స్వయం ఉపాధి దిశగా ఆలోచనలకు ప్రేరణ కలిగిస్తాయి," అని సూచించారు. కెరీర్ గైడెన్స్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ టి. అరుణకుమారి, కో కో ఆర్డినేటర్ కోటగిరి రాంబాబు, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ పారెల్లి శ్రీనివాస్ సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జె మాధవి, డాక్టర్ వేముల కామేశ్వరరావు, డాక్టర్ శెట్టి స్వరూపారాణి, డాక్టర్ శ్రీదేవి, పొట్లపు శ్రీనివాసరావు, బాబ్జి ఖాన్, ఈ శ్రీను, రమేష్, విమల, దీపిక, వకుల కరిమ, ధర్మారావు, పవన్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యాలయాన్ని ప్రారంభించిన జిల్లా అధ్యక్షులు వాసి రెడ్డి రామనాథం



దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్) మండల కేంద్రంలోని నూతనంగా నిర్మించిన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎండి వలీ పాషా అధ్యక్షతన ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం, రాష్ట్ర తెలుగు రైతు అధ్యక్షులు కాపా కృష్ణ మోహన్ కలసి మంగళవారం ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలను కూటమి పార్టీలతో సమర్థవంతంగా ఎదుర్కొని అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు ఈ క్రమంలోనే తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకురావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బాధ్యులు కట్రం స్వామి దొర, కోపరేటివ్ సొసైటీ వైస్ చైర్మన్ కట్టం ఎర్రప్ప, సీనియర్ నాయకులు గడ్డిపాటి సత్యనారాయణ, పారుపల్లి భద్రం, భోగి సత్యం, షేక్ మౌలాలి, నాయుడు వీరస్వామి, నాయుడు సుబ్బారావు, అంకు వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు..

# కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ బిల్లులను చెల్లించాలి

**-కోనేరు పూర్ణచంద్రరావు**

**లక్ష్మీదేవి పల్లి సూర్య ((మేజర్ న్యూస్) -**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్లకు గత రెండు సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న బిల్లులన్నీ త్వరితగ దిన చెల్లించాలని కోరుతూ జిల్లా కాట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ఉన్న కాంట్రాక్టర్లు మూకుమ్మడిగా కోనేరు పూర్ణ చందర్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందజేసినట్లు కోనేరు పూర్ణచందర్ రావు తెలిపారు. ఈనెల 20వ తారీకు వరకు కాంట్రాక్టులకు పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లించినట్లయితే ప్రస్తుతం వర్కింగ్ లో ఉన్న



పనులన్నింటినీ నిలుపుదల చేస్తామని ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి వినతి పత్రం ద్వారా తెలియజేశామని ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కోనేరు పూర్ణచంద్రరావు, కాంట్రా మధు, వై శ్రీనివాస్ రెడ్డి, నాగేశ్వరరావు, పి శ్రీనివాస్ రావు,ఆలేటి శ్రీనివాసరావు, దాసరి శ్రీనివాస్, రావి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## డి.ఎల్.ఆర్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

**-రజాక్ కు వినతి పత్రం ఇస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు**

**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)**
సింగరేణి సత్తుపల్లిలో కాంట్రాక్ట్ పద్ధతిలో నిర్వహిస్తున్న ఉద్యోగుల పలు సమస్యలను పరిష్కరించాలని కాంట్రాక్ట్ కార్మికులు సోమవారం కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ క్రమంలో కాంట్రాక్ట్ , ఔట్సోర్సింగ్ పద్ధతిలో సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల పలు సమస్యలు పరిష్కరించాలని రజాక్ సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యంగా సింగరేణి యాజమాన్యం సింగరేణి ప్రభావిత ప్రాంత భూ నిర్వాసితులకు ఉద్యోగం కల్పించాలని కోరారు. అదేవిధంగా జే.వి.ఆర్ ఓసీలో కాంట్రాక్ట్ పద్ధతిలో వివిధ డిపార్ట్మెంట్లో నిర్వహిస్తున్న ఉద్యోగులను కొనసాగించాలని కోరారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి జి.ఎం మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రజాక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఐఎన్టియుసి బ్రాంచ్ నాయకులు తీగల క్రాంతికుమార్ , నాగ ప్రకాష్ , మల్లారపు కొమరయ్య , రామారావు ఫిట్ సెక్రటరీ జే.వి.ఆర్ ఓసి , బాలాజీ ఫిట్ సెక్రటరీ కిష్టారం ఓసీ, నాగేశ్వరరావు ఫిట్ సెక్రటరీ జే.వి.ఆర్ సి.హెచ్.పి , నాయకులు కోటి , ఐ వి రెడ్డి , మురళి , రాము , వెంకటస్వామి , సతీష్ , శ్రీకాంత్ , రాంబాబు , రాజేందర్ , గోపి , శ్రీధర్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన 4 గురు రిమాండ్

**త్వరలో మరికొందరిని గుర్తించి రిమాండ్ కు తరలిస్తామన్న ఎస్సై రవి**



జూలూరుపాడు,సూర్య (మేజర్ న్యూస్)జూలూరుపాడు పోలీస్ అధికారుల విధులకు ఆటంకం కలిగించి స్టేషన్ పై దాడికి ప్రయత్నించిన నలుగురిని మంగళవారం జూలూరుపాడు ఎస్సై బాదావత్ రవి రిమాండ్ కు తరలించారు.ఎస్సై రవి రిమాండ్ కు తరలించిన వారి వివరాలను వెల్లడించారు. అన్నారుపాడు గ్రామానికి చెందిన యువతి,జూలూరుపాడుకు చెందిన యువకుడు ప్రేమ వివాహం విషయంలో 14 మంది పోలీస్ స్టేషన్ పై దాడికి యత్నించండంతో వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని,దాడి కేసులో బాణోత్ సురేష్,బాణోత్ రమేష్,లకావత్ రోజా,బాదావత్ జవహర్ లాల్ లను అదుపులోకి తీసుకుని రిమాండ్ కు పంపడం జరిగిందని పేర్కొన్నారు.దాడికి యత్నించిన మరికొందరిని త్వరలోనే గుర్తించి రిమాండ్ కు పంపడం జరుగుతుందని తెలిపారు.పోలీసుల విధులకు ఆటంకం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని,శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని ఎస్సై రవి హెచ్చరించారు.

# చిత్తడి నేలలు పర్యావరణ సమతుల్యతకు కీలకమైన జీవ వ్యవస్థలు

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

కొత్తగూడెం సూర్య (మేజర్ న్యూస్) పర్యావరణ పరిరక్షణ, భూగర్భ జలాల పెరుగుదల, పర్యాటక అభివృద్ధి దృష్ట్యా చిత్తడి నేలల సంరక్షణ అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం ఐ.డి.ఓ.సి కార్యాలయం సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా వెట్ ల్యాండ్ కమిటీ సమావేశం జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న చిత్తడి నేలల గుర్తింపు, భౌగోళిక సరిహద్దుల నిర్ణయం, వాటి పరిరక్షణ, అభివృద్ధి, మరియు సుప్రీం కోర్టు ఆదేశాల అమలుకు సంబంధించిన అంశాలపై సమగ్రంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ"సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా చిత్తడి నేలల భౌగోళిక గుర్తింపు ప్రక్రియ వేగవంతం చేయడం



అత్యవసరం. ఇందుకోసం అటవీ శాఖ, రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, సర్వే విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్ణీత గడువులోపు గుర్తింపు ప్రక్రియను పూర్తి చేయాలి అని తెలిపారు."జిల్లాలో ప్రాథమికంగా 50 చెరువులను ఎంపిక చేసి, వాటిపై సమగ్ర సర్వే నిర్వహించాలి. వాటి భౌగోళిక సరిహద్దులను ఖచ్చితంగా నిర్ణయించి, క్షేత్ర ధృవీకరణ చెయ్యాలని ఆదేశించారు . గుర్తించిన చిత్తడి నేలల పరిధిలో ఎటువంటి నిర్మాణాలు, మానవ జోక్యం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు."చిత్తడి నేలలు పర్యావరణ సమతుల్యతకు కీలకమైన జీవ వ్యవస్థలు. ఇవి వర్షపు నీటిని నిల్వ ఉంచి భూగర్భ జలాలను పునరుత్పత్తి చేయడంలో, వన్యప్రాణుల నివాస స్థలాలుగా, మరియు పర్యాటక అభివృద్ధికి అనుకూల వాతావరణంగా పనిచేస్తాయి. అందువల్ల చిత్తడి నేలల స్వరూపాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత" అని అన్నారు.వెట్ ల్యాండ్ ప్రాంతాలను అభివృద్ధి చేయడంలో పర్యాటక శాఖతో కలిసి చర్యలు తీసుకోవాలని సూచిస్తూ, పర్యావరణ అనుకూల ప్రాజెక్టులను రూపొందించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా విద్యాచందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ సుజాత, జిల్లా పంచాయతీ అధికారి అనూష మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.